


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 03-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 254 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రాష్ట్రంలో సంక్షోభాలను

## అవకాశాలుగా మల్చుకోండి

- ప్రతిజ్ఞ బూనుదాం.. ప్రగతి సాధిద్దాం
- ఢిల్లీ కంటే సుందర రాజధాని నిర్మించుకోవచ్చు
- కేంద్రం అడుగడుగునా అవమానిస్తోంది
- ధొలేరో నగరర నిర్మాణంపై ఉన్న ప్రేమ అమరావతిపై లేదు
- ఏపీని నెం.1 రాష్ట్రంగా తయారు చేసే శక్తి తెలుగువారికి ఉంది
- నవనిర్మాణ దీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి : ఒంటెద్దు పోకడలతో ఆనాడు రాష్ట్రాన్ని విభజించారని.. తొలి ఏడాదిని రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ప్రారంభించామని ఏపీ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లో నవ నిర్మాణ దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీ మ్యానర్ నుంచి చంద్ర బాబు నాయుడు ర్యాలీగా బెంజ్ సర్కిల్‌కు కాలి నడకన చేరుకు






న్నారు. ప్రజలతో ప్రతిజ్ఞ బూనుదాం, ప్రగతి సాదిద్దాం నినాదంలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అన్ని రాష్ట్రాలు అవతరణ దినోత్సవాలను జరుపుకొంటున్నాయని.. మనకు ఏమి ఇచ్చారని దినోత్సవాలను జరుపుకోవాలని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రంలో సంక్షోభాలను అవకాశాలుగా మలచుకొని ముందుకెళ్తున్నామని అన్నారు. విభజన నష్టాన్ని ఎదుర్కొని ఇప్పుడిప్పుడే ముందుకొచ్చామని పేర్కొన్నారు. దేశంలోనే ఏపీని నెం.1 రాష్ట్రంగా తయరు చేసే శక్తి, సామర్థ్యం తెలుగువారికి ఉందని వెల్లడించారు. అభద్రతా భావంలో ఉన్న ప్రజలకు విశ్వాసం నింపే

తరువాయి 2లో

### కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు

## జీవనదాయిని

### రైతుల కోసం మరెంతో చేయాలనే తపన పెరిగింది

### రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయాలనేదే నా లక్ష్యం

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో సీఎం కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై.. సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు చెబుతూ కేసీఆర్ ప్రసంగించారు. ఆయన ప్రసంగం ఆయన మాటల్లోనే..

తెలంగాణ ఏర్పడితేనే మన రాత మారుతుందని పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళి అర్పిస్తున్నా. ప్రజల్లో మానసిక స్థైర్యాన్ని పెంచుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద పేద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సాయం చేస్తున్నాం. వసతి గృహ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడుతున్నాం. రైతులకు రుణమాఫీ చేశాం, వ్యవసాయ పరికరాలకు రాయితీ ఇచ్చాం. నీటి తీరువా, ట్రాక్టర్లపై వాహన పన్ను రద్దు చేశాం. గోదావరి, కృష్ణా జలాలు పొలాల్లో పారేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవనదాయిని కానుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా వేగంగా, ఆధునిక పరిజ్ఞానంతో కాళేశ్వరం నిర్మిస్తున్నాం. కేంద్ర జలసంఘం సభ్యులు కూడా కాళేశ్వరం నిర్మాణాన్ని మెచ్చుకున్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి తెరాస ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.

#### రూపాయి తీసుకోకుండా రూ.5 లక్షల బీమా..

రైతులందరికీ రూ.5 లక్షల జీవిత బీమా అమలు చేస్తున్నాం. రైతు ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబం చిన్నాభిన్నం అవుతోంది.. ఈ పరిస్థితి రాకూడదనే.. రైతు బీమా పథకాన్ని తీసుకువచ్చాం. రైతుల నుంచి రూపాయి తీసుకోకుండా రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నామని

తరువాయి 2లో

## సీఎంకు నీతి, నియమాలు లేవు

- వంచనపై వైకాపా నేతల గర్జన!
- నెల్లూరులో ప్రారంభమైన దీక్ష.
- చంద్రబాబు మోసాలపై మండిపడిన జగన్, నేతలు



నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తీరని అన్యాయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరు ముమ్మరం చేసింది. నవనిర్మాణ దీక్షల పేరుతో రాష్ట్ర ప్రజలను వంచిస్తున్న చంద్రబాబు మోసపూరిత వైఖరిపై వైకాపా గర్జించింది. ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టంలోని హామీలను సాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘోర వైఫల్యం, పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం నెల్లూరులో వంచనపై గర్జన దీక్ష చేపట్టింది. నెల్లూరులోని వీఆర్ కళాశాల మైదానంలో ఉదయం నుంచి సాయంత్ర 5 గంటల వరకు వంచనపై గర్జన నిరాహార దీక్ష కొనసాగనుంది. ఈ దీక్షలో పదవులకు రాజీనామాలు చేసిన ఐదుగురు వైఎస్సార్ సీపీ లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్లు, పార్లమెంటు జిల్లా అధ్యక్షులు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. నల్లదుస్తులు ధరించి..

తరువాయి 2లో

### ఉద్యోగం కల్పించడమంటే

## నిరుద్యోగులందరికీ ఉద్యోగాలివ్వాలి

- ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొడుతున్నారు
- గరివిడి కార్మికులకు శాంతిభద్రతలు కావాలి
- లోకేష్‌కు మంత్రి పదవి ఇచ్చినంత ఈజీ కాదు
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



చీపురుపల్లి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి తెలుగుదేశం టార్గెట్‌గా తీవ్ర విమర్శలు చేశారు. శనివారం విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ప్రసంగించిన జనసేనాని చంద్రబాబు ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్యను లేవనెత్తిన పవన్ కల్యాణ్.. ఉద్యోగావకాశాలు కల్పించడమంటే మీ అబ్బాయి లోకేష్‌కు మంత్రి పదవి ఇవ్వడం కాదు. మొత్తం ప్రజలందరికీ ఉద్యోగాలు ఇవ్వాలంటూ సీఎంకు చురకలు అంటించారు. వైసీపీ వస్తే భూకబ్జాలు, అక్రమ గనుల తవ్వకాలు, అవినీతి కార్యకలాపాలు పెరిగిపోతాయని చెప్పారు. టీడీపీ వస్తే అవినీతికి తావు ఉండదని చెప్పారు. కానీ

తరువాయి 2లో

## మోదీతి సింగపూర్‌లో అరుదైన గౌరవం!

సింగపూర్: మూడు రోజుల పర్యటన నిమిత్తం సింగపూర్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్రమోదీ చివరి రోజు శనివారం అక్కడి నేషనల్ ఆర్చిడ్ గార్డెన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గార్డెన్‌లోని ఓ పూలమొక్కకు డెన్‌డ్రోబ్రియమ్ నరేంద్రమోదీ అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. 38 సెంటీమీటర్ల పొడవు పెరిగే ఈ పూలమొక్కకు 14-20 పూలు పూస్తాయి. ముదురు వంకాయ రంగులో ఉండే పూల రెక్కలు మెలితిరిగి అందంగా కనిపిస్తాయి.







### నవ్యాంధ్ర నిర్మాణానికి

## తికరణ శుద్ధిగా కృషి చేద్దాం

### ర్యాలీలో పాల్గొన్న మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది




విశాఖపట్నం : రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం ఉదయం విశాఖ నగరంలో నిర్వహించిన వాల్గవ విడత నవ నిర్మాణ దీక్ష కార్యక్రమానికి ఉద్యోగులు,

తరువాయి 7లో

# వైసీపీ నుండి టీడీపీలో చేరిక



అచ్యుతాపురం : తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు.

శనివారం ఎమ్మెల్యే స్వగృహం నందు టీడీపీ నాయకులు కూండ్రపు వెంకు నాయుడు, కూనిశెట్టి రమణ ఆధ్వర్యంలో అచ్యుతాపురం వైకాపాకు చెందిన 50మంది ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరుతున్నారన్నారు.

ఈ కార్య క్రమంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులుకు రూల్స్... పద్ధతులకు నో రూల్స్ ...




అనుమతులు లేని శ్రీకన్య గర్ల్స్ క్యాంపస్

అనకాపల్లి : ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి లేకుండా పట్టణంలో శ్రీకన్య కళాశాల అదనపు క్యాంపస్ నిర్వహిస్తున్న ఈ విషయం బోర్డు అధికారులకు పట్టకపోవడం ప్రస్తుతం కళాశాల వర్గాల్లో చర్చాంశనీయంగా మారింది. వివరాలలోకి వెళ్తే శ్రీకన్యా కాలేజీ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా రెండవ బ్రాంచుని ప్రారంభించి, దానికి శ్రీకన్యా జూనియర్ కాలేజ్ గర్ల్స్ క్యాంపస్ అనే పేరుపెట్టి ఇప్పటికే ఆ క్యాంపస్‌లో అడ్మిషన్లు చేపట్టడమే కాకుండా వాటి రూపంలో ఒకొక్క విద్యార్థి నుండి వేల రూపాయలు మొత్తంలో ఫీజులు గుంజింది. పైగా సదరు క్యాంపసుకు అన్ని అనుమతులు ఉన్నాయని విద్యార్థి తల్లిదండ్రుల ముందు నమ్మబలికింది. విద్య వ్యాపారంగా మారిపోయిన పరిస్తితిల్లో సదరు విషయాన్ని గుర్తించలేక పోతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆ కళాశాలలో అడ్మిషన్లు కోసం ఎగబడుతున్నారు. ఈ విషయంపై అవగాహన ఉన్న ఒకరు ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు అనుమతుల కోసం ప్రశ్నిస్తే త్వరలో వస్తాయని చెప్పుకొస్తున్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు స్పందించి ఇలాంటి కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎరకయ్య చెరువు అభివృద్ధికి రూ.19.6లక్షలు

రావికమతం : మత్సవానిపాలెం ఎరకయ్య చెరువు అభివృద్ధికి నీరు చెట్టు పథకం కింద నిధులు మంజూరయ్యాయని ఇరిగేషన్ ఏఈ దుర్గాదేవి తెలిపారు. మత్సవానిపాలెం, మర్రివలస, దొండపూడి రెవెన్యూ పరిధిలో ఉన్న వంద ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే ఈ చెరువు 3.60 ఎకరాల్లో ఉంది. చాలా కాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో చెరువు గర్భం పూడికిపోయి ఆయకట్టు భూములకు సాగు నీరు అందటం లేదు. దీనికి తోడు మదుములు, స్లూయిస్ కూడా శిధిలమై చెరువులోకి వచ్చి చేరుతున్న నీరు నిల్వ ఉండటం లేదు. ఈ విషయమై పలుమార్లు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన నీరు చెట్టు పథకం కింద రూ.19.60 లక్షలు మంజూరు చేయించారు. వీటితో చేపట్టాల్సిన పనులపై ఆయకట్టు రైతులతో ఇరిగేషన్ ఏఈ చర్చించారు. చెరువుగర్భం పూడికతీతతో రెండు మధుములు, స్లూయిస్ నిర్మించాలని తెలిపారు.

## గురుకులలో ప్రవేశం కొరకు

# నోటిఫికేషన్ విడుదల

కొయ్యూరు : గురుకులలో 6వ, 7వ, 8వ, 9వ తరగతి మిగిలిన సీట్లకు కొరకు నోటిఫికేషన్ విడుదలైందని ఏటిడబ్ల్యూఒ శ్రీనివాస రావు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవా లన్నారు. ఈ నెల 7వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చునన్నారు. ఈ నెల 11న పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

రోలుగుంట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ బి.సుజాత తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వివిధ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తులను అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## ఈనెల 4న పాడేరులో

# జనసేన యాత్ర

కొయ్యూరు : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జూన్ 4సోమవారం పాడేరులో ప్రజాసంకల్పయాత్రలో పాల్గంటారని మండల జనసేన నాయకుడు సాగిన బుజ్జిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో జననేత పవన్ కళ్యాణ్ ప్రజాసంకల్పయాత్ర దిగ్విజయంగా జరుగుతుందని రాష్ట్ర ప్రజలు, అభిమానులు ఆయనకు వీరాజనాలు పడుతున్నారని, అదే విధంగా జూన్ 4న పాడేరులో జరిగే ప్రజాసంకల్పయాత్రకు బహిరంగ సభకు అభినందనలు జనసేన కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ఆయన కోరారు.

## మొదటి పేజీ తరువాయి

### రాష్ట్రంలో సంక్షోభాలను అవకాశాలుగా మల్చుకోండి

ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తొలిసారిగా గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం చేశామని సీఎం గుర్తుచేశారు. పట్టిసీమ వల్ల కృష్ణా డెల్టాకు జూన్‌లోనే నీళ్లు ఇచ్చామని చెప్పారు. 5 నదులను అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. రాయలసీమకు నీళ్లు ఇచ్చి భద్రత కల్పించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు.

దిల్లీ కంటే సుందర రాజధాని నిర్మించుకోవచ్చని స్వయంగా ప్రధాని చెప్పారని గుర్తుచేశారు. ఆనాడు ఇచ్చిన హామీని మరచిపోయి గుజరాత్‌లో దోలేరో నగరాన్ని నిర్మిస్తున్నారని.. నష్టపోయింది గుజరాత్ కాదు.. ఆంధ్రప్రదేశ్ అని గుర్తుంచుకోవాలని కోరారు. తెలుగుజాతికి రాజధాని నిర్మించాలన్నదే తన లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. అమరావతి నిర్మాణంలో సింగపూర్ ప్రధాని కూడా భాగమవుతున్నారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని చంద్రబాబు విమర్శించారు. అడుగడుగునా అవమానం చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. లాభాలు లేని దిల్లీ-ముంబయి బుల్లెట్ రైలుకు నిధులు ఎలా ఇస్తారు? అని సీఎం ప్రశ్నించారు. ఇక్కడ మెట్రో రైలు అడిగితే గిట్టుబాటు కాదంటున్నారని మండిపడ్డారు. విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం మోసపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

చంద్రబాబు పిలుపు.. టీడీపీలోకి అశోక్‌బాబు

మీకు జై సమైక్యాంధ్ర ఉద్యమం గుర్తు ఉందా.. ఆ ఉద్యమం అట్టర్ ఫ్లాప్ అయ్యిందనుకోండి అది వేరే విషయం.. కాని ఆ ఉద్యమ ఫలితంగా చాలా మంది నేతలు పేర్లు గట్టిగా వినిపించాయి అందులో ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు అశోక్ బాబు పేరును ముద్దుగా ఆరడుగుల బుల్లెట్ అంటూ నేతలు సైతం పదే పదే ప్రస్తావించేవారు. ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రుల లైవ్ ప్రసారాలను సైతం పక్కన పెట్టేసి ఈ ఉద్యమనేత మూతి చుట్టూ మైక్‌లు పెట్టేవారంటే ఆ ఉద్యమంతో అశోక్ బాబు ఎంత ప్రచారంలోకి వచ్చారో అర్థం చేసుకోవచ్చారు.

తెలంగాణ ఉద్యమానికి పోటీగా జై సమైక్యాంధ్ర రావడం.. ఫైనల్ ఫైట్‌లో కేసీఆర్ దీక్షతో సెంట్రల్ గవర్నమెంట్ కదిలిరావడం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం.. తదనంతర పరిణామాలతో ఏపీలో ఎన్నికలు రావడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నిక కావడం చకాచకా జరిగిపోయాయి. ఇక ఉద్యోగ సంఘం నేతగా ఉంటూనే అధికార పార్టీకి నమ్మిన బంటుగా వ్యవహరిస్తున్నారు అశోక్ బాబు. ఇటీవల కర్ణాటక ఎన్నికలకు సైతం అశోక్ బాబు తన బ్యాచ్‌తో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయడానికి ఏపీ ప్రతినిధిగా కర్ణాటకలో మకాం వేశారని బీజేపీ ఆరోపించిన విషయం తెలిసిందే.

ఈ తరుణంలో రేపో మాపో ఏపీ ఎన్జీవో నేత.. టీడీపీ నేతగా మారబోతున్నారనే ప్రచారం గట్టిగానే సాగింది. అయితే అందరూ ఊహించినట్టుగానే అశోక్ బాబుకి చంద్రబాబు నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. శనివారం నాడు విజయవాడలో జరిగిన నవ నిర్మాణ దీక్షలో అశోక్ బాబుకి పసుపుకార్పెట్ పరిచి మరీ పార్టీలోకి ఆహ్వానించారు చంద్రబాబు. అశోక్ బాబు ఎప్పటి నుండో ప్రజలకు సేవ చేస్తున్నారు. ఆయన పార్టీలోకి ఆహ్వానిస్తున్నా.. ప్రజాసేవలో పూర్తిగా మునిగిపోయిన అశోక్‌బాబు లాంటి వాళ్ళు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం వుందని ఆరడుగుల బుల్లెట్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. ఓ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తే పార్టీలోకి రావయ్యా బాబూ.. అని బ్రతిమిలాడినంత పనిచేయడంతో సభకు హాజరైన వాళ్లంగా అవాక్కయ్యారు.

ఇక ఎప్పుడెప్పుడు పసుపు కండువా కప్పుకుందామా అని వెయిట్ చేస్తున్న అశోక్ బాబు.. తనను చంద్రబాబు ఎప్పటి నుండో పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని.. అయితే అకస్మాత్తుగా స్టేజ్‌పై ఆయన పార్టీలోకి ఆహ్వానిస్తారని అనుకోలేదన్నారు. ఇక ముఖ్యమంత్రి సూచన మేరకు త్వరలో నిర్ణయం తీసుకుంటా అంటూ చిరునవ్వులు చిందించారు అశోక్ బాబు.

ఇది నవ నిర్మాణ దీక్షలో హైలైట్. వచ్చే ఎన్నికల్లో తాను కోరుకున్న చోట ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు అశోక్ బాబు ఇన్నాళ్లు లాబీయింగ్ చేశారని.. చివరికి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం రావడంతో పసుపు కండువా కప్పుకునేందుకు రెడీ అయ్యారనేది ఇన్ సైడ్ టాక్.

### కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు జీవదాయిని

అన్నారు. భూముల వివరాలు పారదర్శకంగా ఉండే ధరణి వెబ్‌సైట్ రూపొందించాం.

రైతుల ముఖాల్లో ఆనందం..

రైతు బంధు పథకంతో రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం. సాగుపెట్టుబడి కోసం రైతులు అప్పులు చేయాల్సిన అవసరం తప్పింది. రైతుల కోసం మరెంతో చేయాలనే తపన నాలో పెరిగింది. రైతులను అప్పుల ఊబి నుంచి బయటపడేయాలనేదే నా లక్ష్యం. ఎకరాకు రూ.8 వేల పెట్టుబడిసాయం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. కొందరు ధనిక రైతులు రైతుబంధు చెక్కులు వదులుకొని స్ఫూర్తిగా నిలిచారు. మరికొందరు రైతులు రైతుబంధుకు విరాళాలు ఇచ్చి తమ మంచి మనసు చాటుకున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల అపోహలు పోయాయి..

ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో అపోహలు తొలగి విశ్వాసం పెరగింది. స్వయంగా గవర్నర్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడమే ఇందుకు నిదర్శనం. అక్కడి సదుపాయాలు చూసి గవర్నర్‌ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసీయూ, డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో అనేకమంది కంటి సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు, శస్త్రచికిత్స శిబిరాలు నిర్వహిస్తాం అని కేసీఆర్ అన్నారు.

### సీఎంకు నీతి, నియమాలు లేవు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ.. నేతలు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ప్రసంగించారు.

హోదా పోరాటానికి అంబాసిడర్ వైఎస్ జగన్

ప్రత్యేక హోదా పోరాటానికి బ్రాండ్ అంబాసిడర్ వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించిందన్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ ప్రధాన దోషిగా నిలిచి పోతుందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు నీతి, నియమాలు లేవని, కేవలం కుట్ర పూరిత రాజకీయాలు చేయడమే ఆయనకు అలవాటంటూ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అనేక దుర్మార్గాలు చేశారు కాబట్టి హోదాపై మాట మార్చారని చెప్పారు. ప్రస్తుతం ఏం చేయలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతలకు చంద్రబాబు దగ్గరవుతున్నారని పేర్కొన్నారు. 10 లక్షల మందికి చంద్రబాబు నిరుద్యోగ భృతి ఇస్తామంటున్నారని.. ఆ 10 లక్షల మంది టీడీపీ కార్యకర్తలేనని పెద్దిరెడ్డి విమర్శించారు.

నాలుగేళ్లయినా ఏపీకి న్యాయం దక్కలేదు

వైఎస్ జగన్

రాష్ట్ర విభజన, అనంతర పరిస్థితులపై ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన జరిగి నాలుగేళ్లు అయినా ఏపీ రాష్ట్రానికి న్యాయం దక్కలేదు. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఏపీని మోసం చేశారు. ఏపీకి న్యాయంగా రావాల్సిన ప్రత్యేక హోదాను తిరస్కరించారు. రాష్ట్రానికి ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు. పాలకులు చేసిన మోసానికి 2019 ఎన్నికల్లో ఏపీ ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. అని ఆయన శనివారంపేర్కొన్నారు.

### ఉద్యోగం కల్పించడమంటే నిరుద్యోగులందరికీ ఉద్యోగాలివ్వాలి

మీరు వైసీపీ నాయకులను మించిపోయారు. నలభై ఏళ్ల మీ సుదీర్ఘ అనుభవం ఇసుక మాఫియాకు చట్టబద్ధత కల్పించడానికి ఉపయోగపడింది. అదీ మీరు చేసింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే గారే భార్య పేరిట ఇసుకను తవ్వేస్తున్నారు. అది అవినీతి కాదా? అరాచకం కాదా? అని పవన్ ప్రశ్నించారు.

అవినీతి ఎక్కడ ఉందని సీఎం అడుగుతున్నారు. గరివిడి మాంగనీస్ గనులను చూడండి. ఇక్కడ ఎవరికీ అనుమతులు లేవు. ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుండగా.. టీడీపీ నేతలకు లబ్ధి చేకూరుతోంది. మైనింగ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడం అవినీతి కాదా..? అని జనసేనాని ప్రశ్నించారు.

కార్మికులకు భద్రత కావాలి. మీరెంత సేపు పారిశ్రామిక వేత్తల కష్టాలే తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదు. ఫెర్రో అల్లాయిస్, జ్యూట్ మిల్లులు మూతపడుతున్నాయి. జనసేన కార్మికులు అండగా ఉంటుంది. మీ సమస్యను అధ్యయనం చేస్తాం. మీకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. జనసేన ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తుందని పవన్ హామీ ఇచ్చారు.

దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలంటే.. ప్రభుత్వంలో ఉండగానే దోచేసుకుందాం అని టీడీపీ భావిస్తోంది. ఇసుక దోపిడీ ఆపేయకపోతే.. 2050 నాటికి ఉత్తరాంధ్రలోని 19 నదులు మాయం అవుతాయి. చంద్రన్న బీమా పథకం ప్రయోజనాలు కింది స్థాయికి వెళ్లడం లేదని పవన్ తెలిపారు.

## స్పష్టమైన ప్రత్యామ్నాయ

# మార్గాలను చూపాలి

- ఎన్ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని స్వాగతిస్తున్నాం
- ఎన్ఎస్‌టీఎల్ గోడ తొలగించేలా చర్యలు చేపట్టాలి
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టాలి
- షీలానగర్ తాత్కాలికంగా టోల్‌గేటు ఫీజు వసూలును నిలిపివేయాలి
- వైసీపీ నగర అధికార ప్రతినిధి బి.ఎస్.కృష్ణ (ఆల్ఫా కృష్ణ)

విశాఖపట్నం: దశాబ్దాల కాలంగా డిమాండ్‌గా ఉన్న ఎన్ఏడీ పైవంతెన (ఫ్లైఓవర్) నిర్మాణం ఎట్టకేలకు ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ప్రజలకు, వాహన చోదకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్పష్టమైన ప్రత్యామ్నాయ మార్గాలు చూపిన తరువాతే ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టాలని వైకాపా నగర అధికార ప్రతినిధి బి.ఎస్.కృష్ణ (ఆల్ఫా కృష్ణ) ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. ప్రజలకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు, పాదచారులకు ఇబ్బంది లేకుండా స్పష్టమైన ప్రత్యామ్నాయ మార్గాను చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్ఏడీ జంక్షన్ మీదుగా ప్రయాణాలు చేయాల్సిన వారంతా ఆందోళన, గందరగోళానికి గురవుతున్నారన్నారు.

ఎన్ఏడీ వద్ద పైవంతన నిర్మాణం ఆవశ్యమని, అయితే ఎవరికి ఇబ్బంది కలగకుండా అనుకున్న సమయంలో నిర్మాణాన్ని చేపట్టాలని ప్రకటనలో కోరారు. ఎన్ఏడీ కూడలి గుండా ప్రయాణించే వారికి పోలీసులు, జీవీయంసీ అధికారులు కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారని, వాటిని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే ఆయా ప్రత్నామ్నాయ మార్గాల్లో క్షేత్రస్థాయిలో సమస్యను పరిగణలోనికి తీసుకో లేదన్నారు. దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు.

ప్రయాణీకులకు ఏయే ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలో తెలిపే విధంగా పోలీసు స్పష్టంగా బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు.



ఎన్ఎస్‌టీఎల్ గోడ తొలగించేలా చర్యలు చేపట్టాలి

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సింహాచలం లక్ష్మినగర్ నుంచి జాతీయ రహదారిని కలిపే 80 అడుగుల రోడ్డుకి అడ్డంగా ఉన్న ఎన్ఎస్‌టీఎల్ గేటును తొగించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఆల్ఫా కృష్ణ ప్రకటనలో కోరారు. ఈ గేటును తొలగిస్తే సింహాచలం నుంచి పీఎఫ్ కార్యాలయం వద్ద గల జాతీయ రహదారికి చేరుకోవచ్చునన్నారు. ఈ గోడను తొలగించాలని మూడు దశాబ్దాలుగా స్థానికులు పోరాడుతూనే ఉన్నారన్నారు. ఎన్ఎస్‌టీఎల్ గోడను తొలగించేందుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని ప్రకటనలు వేలువడుతున్నాయే తప్ప అవి అమలకు నోచుకోలేదన్నారు. ఎన్ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభం మొదలైంది, కానీ గోడ తొలగింపు విషయంలో చర్యలు శూన్యమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ఎన్ఎస్‌టీఎల్ గోడ తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మరో వారం రోజుల్లోగా పాఠశాలలు ప్రారంభం కానున్నాయని, ఈలోగా సమస్యను పరిష్కరించకపోతే గందరగోళ పరిస్థితులు నెలకొంటాయన్నారు.

తాత్కాలికంగా టోల్‌గేటు ఫీజు వసూలును నిలిపివేయాలి

ఎన్ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణం అయ్యేంత వరకు షీలానగర్ వద్ద గల టోల్‌గేట్ ఫీజు వసూలును తాత్కాలికంగా నిలిపివేయాలని ఆల్ఫా కృష్ణ ప్రకటనలో కోరారు. అనకాపల్లి, గాజువాక తదితర ప్రాంతాల నుంచి వాహన చోదకులు షీలానగర్ మీదుగా నగరానికి చేరుకోవాలని పోలీసులు సూచిం చారని, అయితే ఈ మార్గంలో టోల్‌గేట్ ఉండటం వల్ల ఈ రహదారి గుండా వెళ్లేందుకు వాహనదారులు ఇష్ట పడటం లేదన్నారు. టోల్‌గేట్ ఫీజును తాత్కాలికంగా నిలిపివేసి వాహనదారులకు భారం లేకుండా చూడాలని కృష్ణ ప్రకటనలో కోరారు. అదేవిధంగా పోలీసులు సూచించిన మిగతా ప్రత్యామ్నాయ మార్గాలు కూడా ప్రయాణీకులకు అంత అనువుగా లేవన్నారు.

వాహనదారులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా ప్రయాణించే విధంగా స్పష్టమైన ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని ఆల్ఫా కృష్ణ విజ్ఞప్తి చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VIZAG

'e' Procurement Tender Notice No.08/2018-19/E.E-II(WS-M)/DB/01-06-2018

స్వచ్ఛ ఆంధ్ర

| EE(WSM) -SHORT TENDER | | | EE(WSM)-SHORT TENDER | |
|---|---|---|---|---|
| 01. | Number of Works | : 1 Nos | Number of Works | : 1 Nos |
| 02. | Value of Works (ECV) | : 8.07 Lakhs | Value of Works (ECV) | : 5.35 Lakhs |
| 03. | Down Loading starting Date | : 02-06-18 @ 02.00 PM | Down Loading starting Date | : 02-06-18 @ 02.00 PM |
| 04. | Down Loading ending Date | : 05-06-18 @ 03.00 PM | Down Loading ending Date | : 08-06-18 @ 03.00 PM |
| 05. | Last date of bid submission | : 05-06-18 @ 04.00 PM | Last date of bid submission | : 08-06-18 @ 04.00 PM |
| 06. | Date of Opening of Tender | : 05-06-18 @ 05.00 PM | Date of Opening of Tender | : 08-06-18 @ 05.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-II(WS) before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in

EE-II(WS-M)

స్వచ్ఛ విశాఖ

బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో రక్తదాన శిబిరం



ఆరిలోవ: ఆరిలోవలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో శనివారం రక్త సేకరణ శిబిరం నిర్వహించారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ రక్త నిధికి చెందిన డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ వసంత రావు ముఖ్య అతిథిలుగా పాల్గొని, ఎవరో తెలియని వారికి ప్రాణదాతలుగా మారే ఇటువంటి మహోన్నత కార్యక్రమంలో యువత భాగస్వామి కావడం ముదావహమన్నారు. ఆరోగ్యవంతమైన 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్కులు ప్రతి 3 నెలలకు రక్త దాన చేయవచ్చని, ముఖ్యంగా గర్భిణీలు, అత్యవసర శస్త్ర చికిత్సలు, కేన్సరు రోగులకు ఈ రక్తం ప్రాణ దానం చేస్తుందని అన్నారు. రక్త దానం చేసిన 40 మంది ఇనిస్టిట్యూట్ విద్యార్థులు మరియు సిబ్బందిని ఇన్‌చార్జ్ సి.వి.ఎన్.దాసు అభినందించారు.

# టీఎస్సార్ ఉచిత వైద్య శిబిరాలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం పలు చోట్ల ఉచిత సంచార వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాలను నందమూరి నగర్, వెంకటాపురం, కోట వీధి, కన్వేయర్ బెల్ట్, గాజువాక, పెదవాల్తేర్, ఆరిలోవ తదితర ప్రాంతాలలో వైద్య శిబరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలందించారు. 470 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసపమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# బాక్సింగ్ క్రీడతో శారీరక దారుఢ్యం మెరుగు

**విశాఖ నుంచి జాతి మెచ్చిన బాక్సర్లు తయారు కావాలి**

**వైకాపా తూర్పు నియోజక వర్గ ఇంచార్జి వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం: క్రీడా నగరంగా ఖ్యాతి గాంచిన మహా విశాఖ నగరం నుంచి జాతి మెచ్చిన బాక్సర్లు తయారు కావాలని వైకాపా తూర్పు నియోజక వర్గ ఇంచార్జి వంశీ కృష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక మరిడిమాంబ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బాక్సింగ్ శిక్షణ శిబిరాన్ని శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాక్సింగ్ క్రీడ శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసంతో పాటుగా ఒక మంచి పోటీ తత్వాన్ని అలవరుస్తోంది అని తెలియజేశారు, స్థానిక చిన వాల్తేర్ రెల్లి వీధి నుండి ఆంధ్ర ప్రదేశ్ తరపున నేషనల్ బాక్సింగ్ పోటీలకు వెళ్లిన క్రీడాకారులు ఉన్నారని, యువతకు మంచి తోడ్పాటు అందిస్తే అన్ని రంగాలలోను రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తెస్తారని తెలియజేశారు. మహిళలు కూడా బాక్సింగ్ రంగంలో రాణించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన వైజాగ్ నుండి కూడా మేరీ కోమ్ లాంటి మహిళా బాక్సర్లు తయారు కావాలని కోరారు. ఈ సందర్భంగా మరిడిమాంబ బాక్సింగ్ క్లబ్‌కి బాక్సింగ్ గ్లోస్, పంచ్ ప్యాడ్లు అందచేశారు. బాక్సింగ్ కోచ్ దండు నాగేశ్వర్ రావు, చెన్న అప్పలరాజు, సుమన్, 18వ వార్డు వైకాపా అధ్యక్షుడు మధుపాడ రవి, ప్రొ. లక్ష్మీనారాయణ, ఖాదర్ బాబా, బాక్సింగ్ రిఫరీ మరిపూడి అప్పారావు, డి.ఏ. నాయుడు, సంగీతారావు సాగర్, నరేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక శాస్త్రాల పరిశోధనలపై గీతం వర్క్‌షాప్

సాగర్‌నగర్: సామాజిక శాస్త్రాలలో అంతర్ విభాగ పరిశోధనలపై కలిగే ప్రయోజనాలు సిద్దాంత వ్యాసాలను సమర్పించడంలో పాటించాల్సిన మెలకువలపై గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆద్వర్యంలో జున్ 11 నుంచి 15వ తేదీ పరకు వర్క్‌షాప్ (కార్యశాల)ను నిర్వహిస్తున్నట్లు ఆ స్కూల్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ తెలిపారు.

రీసెర్చ్ డిజైన్, రీసెర్చి మెథడాలజీ, రీసెర్చి రిపోర్ట్ డ్రాఫ్టింగ్ వంటి అంశాలపై ఎంఫిల్, పిహెచ్‌డి చేయాలకునే వారికి ఈ వర్క్‌షాప్‌లో అవగాహన కల్పిస్తామన్నారు. సామాజిక శాస్త్రాల పరిశోధనలలో విశ్వవ్యాప్తంగా వస్తున్న సరికొత్త మార్పులు తెలియజేస్తామన్నారు.

ముఖాముఖి చర్చలు, సందేహాల నివృత్తి, నిపుణుల మార్గదర్శకంలో జరిగే ఈ వర్క్‌షాప్‌లో ఎవరైనా హాజరు కావచ్చునని తెలిపారు.

ఆసక్తి గల వారు జూన్ 5వ తేదీలోగా స్కూల్ ఇన్‌ఛార్జి డైరక్టర్‌ను (మొబైల్ 9492187303,లేదా 0891-2840317)లో సంప్రదించాల్సిందిగా సూచించారు.

# జ్ఞానాపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం

**కాలుష్య సమస్యలతో భాదపడుతున్నట్లు వైద్యుల గుర్తింపు**



విశాఖపట్నం: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం 2న స్థానిక జ్ఞానాపురంలోని 44వ వార్డు కమ్యూనిటి హల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికులలో ఆధిక శాతం మంది కాలుష్య సమస్యలు, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం 220 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు ఇరోతి చిన్నకుమార్, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు, లేళ్ల కోటేశ్వరరావు, పాండురంగారావు, విల్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజేపీలు రాష్ట్రానికి దగా చేశారు : ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : కాంగ్రెస్ భారతీయ జనతాపార్టీల రాష్ట్రానికి తీరని అన్యాయం చేసాయని అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ అన్నారు. పట్టణంలో రావుగోపాలరావు కళాక్షేత్రంలో శనివారం నవ నిర్మాణ దీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటూ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిందని, విమర్శించారు. భారతీయ జనతాపార్టీ విభజన హామీలు నెరవేరుస్తామని చెప్పి దగా చేసిందన్నారు. రెండు పార్టీలు రాష్ట్రానికి తీరని అన్యాయం చేసారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. కేంద్రం మొండి చేయి చూపిస్తున్న తన అనుభవంతో చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ మంచి పాలన అందిస్తున్నారని అన్నారు. బాబూకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరికి ఉందన్నారు. పొలవరంకు నిధులు మంజూరు చేయకపోయిన పనులు మాత్రం కొనసాగిస్తూ పూర్తి చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని బాబు పనితీరును కొనియాడారు. కేంద్రం మొండి చేయివలన రాష్ట్రానికి రావలిసిన పరిశ్రమలు రాకుండా పోతున్నాయన్నారు. కేంద్ర వైకరిని ప్రతీ కార్యకర్త ప్రజలలోకి తీసుకువెళ్లాలని చెప్పారు. రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య దర్శి బుద్ద నాగజగదీష్ ఆర్డీవో సూర్యకళ, తహశీల్దార్ సత్య నారాయణ, ఎంపిడివో వెంకటరమణ, మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ పాపారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యవతి, విష్ణుమూర్తి, జెడ్పీటీసీ పల్లెల గంగాభవానీ ప్రసంగించారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని తిరస్కరించండి

**పర్యావరణాన్ని పరిరక్షించండి**

విశాఖపట్నం: ప్లాస్టిక్ కాలుష్యాన్ని తిరస్కరించండి - పర్యావరణాన్ని పరిరక్షించండి అని ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది తన నినాదంగా పేర్కొంది. దీనిని దృష్టిలోనికి తీసుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఎ.యు. ఇంగ్లీష్ మీడియం స్కూల్, పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థలు సంయుక్తంగా శనివారం ఎ.యు. ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రిన్సిపాల్ నర్సింగరావు ఆధ్వర్యంలో 3 జూన్ 2018 (ఆదివారం) సాయంత్రం 4.30 గంటలకు ఎయు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి ఎయు కన్వెన్షన్ మీదుగా వై.ఎమ్.సి.ఎ వరకూ నిర్వహించబోయే పర్యావరణ సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను తెలియ జేశాయి. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వా నితులే. ప్రధానంగా ఈ ఏడాది పర్యావరణ పరిరక్షణ రోజును భారత దేశంలో నిర్వహిస్తు న్నామనీ, మన భూగోళాన్ని కాలుష్యం లేని హరిత సంవత్సరంగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొ దల చినవారు 9866815597, 7382420996, 7207835806 నెంబర్లను సంప్రదించండి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఎలెక్ట్రికల్ పని**

ఇ-టెండరు ప్రకటన నెం. VSKP-EL-C-T-122E, తేదీ. 30.05.2018

**పని పేరు:** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్‌లో కోరాపుట్-సింగపూర్ రోడ్ మధ్యన డబ్లింగ్‌నకు సంభందించి కోరాపుట (యార్డు మినహాయించి)-బైగూడ (యార్డు కలుపుకుని) మధ్యన 25KV AC OHE డిజైన్, సప్లయి, ఎరాక్షన్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ చేయుట.

**సుమారు టెండరు విలువ:** ₹1173.86 లక్షలు, బయానా: ₹ 7,36,940/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 05.07.2018న 1200 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయుటమైనది.

చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (Con), భువనేశ్వర్

PR-28/CB/18-19


# టీడీపీ నాయకుల ఆరోగ్య పరిరక్షణకు నగదు అందజేత



టిడిపి నాయకులకు సంక్షేమ నిధిని అందజేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘ సేవలు అందిస్తున్న ముగ్గురు నాయకులకు వారి ఆరోగ్య పరిరక్షణకు గాను పార్టీ సంక్షేమ నిధి నుండి మంజూరు చేసిన 50వేల నగదును పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుల, రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వారికి అందజేశారు. శనివారం నర్సీపట్నం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన లోకవరపు రామునాయుడుకు రూ.30వేలు, నర్సీపట్నం మండ లం గబ్బాడ గ్రామానికి చెందిన నిద్ర కన్నంనాయుడుకు రూ.20వేలు, మాకవర పాలెం మండలం వజ్రగడ గ్రామానికి చెందిన వంటాకుల సత్యనారాయణకు రూ.20వేలు వారి ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం కోసం పంచాయతీరాజ్‌శాఖా మంత్రి నారా లోకేష్ మంజూరు చేసిన ఈ నగదును అందజేస్తున్నట్లు మంత్రి అయ్యన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా గ్రామీణ ప్రధాన కార్యదర్శిబుద్దనాగజగదీశ్వరరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల పుణ్యస్థలి బాలి

వార్త 4లో....


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**నిర్మాణపు పని**

ఇ-టెండరు ప్రకటన నెం. ETCECONIBBS 2018040 తేదీ. 30.05.2018

**వివరణ:** కొత్తవలస-కోరాపుట్ డబ్లింగ్ ప్రాజెక్టు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్‌లో KK మార్గం నందు పద్మా-అరకు సెక్షన్ మధ్య మేజరు వంతెనలు నెం. 364 (1x12.20M+ 1x18.30M+1x12.20M కాంపోజిట్ గిర్డర్), వంతెన నెం. 380 (1x12.20M+ 1x18.30M+1x12.20M కాంపోజిట్ గిర్డర్), వంతెన నెం. 381 (1x12.20M+ 1x24.40M+1x12.20M కాంపోజిట్ గిర్డర్), వంతెన నెం. 393 (1x12.20M కాంపోజిట్ గిర్డర్), వంతెన నెం. 396 (1x12.20M+ 1x18.30M+ 1x12.20M కాంపోజిట్ గిర్డర్), వంతెన నెం. 401 (1x18.30M+ 1x24.40M+ 18.30M కాంపోజిట్ గిర్డర్) & వంతెన నెం. 436 (1x18.30M+ 1x30.50M+ 18.30M కాంపోజిట్ గిర్డర్) నిర్మించుట.

**సుమారు పని విలువ:** ₹3867.48 లక్షలు, బయానా: ₹ 20,83,750/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 06.07.2018న 1200 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి పదిహేను రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయుటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్

PR-29/CB/18-19


# గుట్కా, మద్యం సీసాలతో ఐదుగురి అరెస్టు



పాచిపెంట : పోలీసులు ఎంత నిఘా పెంచి, దాడులు సాగించినా చెక్కు చెదరని వ్యాపారధోరణితో కొంతమంది చిరువ్యాపారులు సాగిస్తున్న గుట్కా, మద్యం అక్రమ వ్యాపారులు గుట్టురట్టు అయ్యింది. ఈ క్రమంలో పాచిపెంట మండలం కోడికాళ్లవలస, మాతుమూరు, గిరివినాయుడుపేట, పాంచాళి గ్రామాల్లో పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ఐదుగురు వ్యాపారులు పట్టుబడినట్లు పాచిపెంట ఎస్‌ఐ ఎ.సన్యాసినాయుడు తెలిపారు. ఆయన కథనం ప్రకారం కోడికాళ్లవలస గ్రామం వద్ద చిరువ్యాపారం టీకొట్టు నడుపుతున్న గాదె మహేష్‌అనే వ్యక్తి బెల్టుదుణాణం నిర్వహించినట్లు గుర్తించి దాడులు నిర్వహించగా తొమ్మిది మద్యం సీసాలు పట్టుబడినట్లు తెలిపారు. అలాగే మాతుమూరు గ్రామానికి చెందిన ఇండూరి సురేష్ 110 గుట్కా పాకెట్లుతో దొరికినట్లు తెలిపారు. గురవినాయుడుపేటకి చెందిన సి.హెచ్.రామకృష్ణ 237 గుట్కా కవరులు కలిగిపట్టుబడినట్లు తెలిపారు. పాంచాళి గ్రామానికి చెందిన పూసర్ల అర్జునరావు143 గుట్కా కవరులు కలిగి పట్టుబడినట్లు తెలిపారు. అలాగే జి.పత్తిరాజు 100 గుట్కా కవరులు కలిగిపట్టుబడినట్లు ఎస్‌ఐ సన్యాశినాయుడు తెలిపారు. మద్యం బాటిళ్లుతో పాటు 590 గుట్కా పాకెట్లుతో పాటు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని కల్తీ ఆహార పదర్థంగా ప్రజారోగ్యంకి ముప్పు కలుగుతుందని గుర్తించి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విజయనగరం వారికి కేసు బదిలీ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

# భారతదేశం వేదాలకు పుట్టినిల్లు - నారాయణం శ్రీనివాస్

విజయనగరం: భారతదేశం వేదాలకు పుట్టినిల్లు అని ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ అన్నారు. మహారాజా సంస్క ృత కళాశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ మహిమాన్వితమైన వేదాలలోని సారాన్ని పాఠ్యాంశాలుగా నేర్చుకోవడం, సాహితీ విలువలు గలిగిన పద్యాలను పఠించడం వలన విద్యార్థులకు సత్ప్రవర్తన అలవడుతుందని, తద్వారా రేపటి సమాజం ఉన్నత విలువలతో కూడిన వ్యక్తులను కలిగి ఉండేందుకు దోహదపడుతుందని అన్నారు. పెద్దలను, మహిళలను గౌరవించే సంస్కారం గుణాత్మక విద్యవలనే సాధ్యమౌతుందని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందచేసారు.


**భారత ప్రభుత్వం**

**జౌళి మంత్రిత్వ శాఖ**

**డెవలప్‌మెంట్ కమీషనరు వారి కార్యాలయం ( హస్తకళలు)**

**హస్తకళల అవార్డులు 2017**

నిర్దేశ నమూనాలో పూర్తి చేసిన భారత వాసులు హస్తకళల రంగంలో పని చేసే ప్రముఖ సంస్థల నుంచి క్రింది పేర్కొన్న విభాగాల్లో హస్తకళల రంగంలో అసాధారణ సహకారమునకై క్రింది ఇచ్చిన వివరాల ప్రకారం దరఖాస్తులు కోరడమైనది:

| క్ర.సం | అవార్డు పేరు | అవార్డు యొక్క కనిష్ట సంఖ్య | | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | | జనరల్ | స్త్రీలకు మాత్రమే | అంతరించిపోతున్న కళలు | |
| 1. | శిల్పగురు అవార్డు | 10 | శూన్యం | శూన్యం | 10 |
| 2. | జాతీయ అవార్డు | 20 | 5 | 5 | 30 |
| 3. | డిజైను ఆవిష్కరణ అవార్డు | 03 | శూన్యం | శూన్యం | 03 |

శిల్పగురు అవార్డుకు మాస్టర్ హస్తకళాకారుడు & జాతీయ అవార్డు డిజైను ఆవిష్కరణ అవార్డుకై 50 సంవత్సరాలు/30 సంవత్సరాలు వయస్సు 31.12.2017 నాటికి నిండి ఉండాలి. అతడు/ఆమె వరుసగా 31.12.1967 మరియు 31.12.1987కు ముందు జన్మించి ఉండవలెను.

2. హస్తకళల అవార్డు యొక్క దరఖాస్తు మరియు వివరణాత్మక సూచనలను డెవలప్‌మెంట్ కమిషనరు (హస్తకళలు) కార్యాలయ వెబ్‌సైట్: www.handicrafts.nic.in నుంచి డౌన్‌లోడ్ చేయగలరు. ఏదేని సమాచారము/ సహకారానికై ప్రాంతీయ అధికారిక కార్యాలయాలు దగ్గరలోని హస్తకళల సహాయక కేంద్రాలు రూపకల్పన & టెక్నికల్ డెవలప్‌మెంట్, కేంద్రాలు, హస్తకళల మార్కెటింగు & సేవల ఎక్స్‌టెన్షన్ కేంద్రాలు సందర్శించగలరు. వారి టెలిఫోన్ నెంబర్లు మరియు పూర్తి చిరునామా వెబ్‌సైట్‌లో ఇవ్వబడింది.

3. అన్ని విధాలుగా పూర్తి చేసిన దరఖాస్తులు హస్తకళల ఎంట్రీలు, అవసరమైన దస్తావేజులలో దగ్గరలోని హస్తకళల సహాయక కేంద్రాలు రూపకల్పన & టెక్నికల్ డెవలప్‌మెంట్, కేంద్రాలు, హస్తకళల మార్కెటింగు & సేవల ఎక్స్‌టెన్షన్ కేంద్రాలు కేంద్ర, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్లు, జిల్లా పరిశ్రమల కేంద్రాలకు **శుక్రవారము, 31 ఆగస్టు 2018న సాయంత్రం 5.00 గం.లలోపు చేరవలెను.**

**డెవలప్‌మెంట్ కమీషనరు (హస్తకళలు)**
**జౌళి మంత్రిత్వ శాఖ**
**పడమటి బ్లాకు నెం.7,**
**ఆర్.కె.పురం, న్యూఢిల్లీ - 110066,**
**టెలిఫోన్ నెం. 011-26178640**
**ఫ్యాక్సు నెం. 011-26163085**

davp 41103/11/0003/1819

# విజయభాను సంపాదకీయం

## పర్యావరణ పరిరక్షణే ప్రధానం

మన నగరాల్లో వాయు కాలుష్యం ఎంతగా ఉందో ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికలో మరోసారి వెల్లడించింది. దీనికి మళ్ళా ఉలిక్కిపడాల్సిందేమీ లేదు. ఇప్పటికే అనేక నివేదికలు ఈ దుస్థితిని శాస్త్రీయ ఆధారాలతో వెల్లడించాయి. కోట్లాదిమందికి ఈ కాలుష్యం బాధ అనుభవమే. ఢిల్లీలో పొగమంచుతో ఊపిరాడక జనం ఇబ్బంది పడ్డ రోజులు ఇంకా ఎవరూ మరిచిపోలేదు. అయినా ఏమీ జరుగనట్టు, అంతా బాగున్నట్టు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న దశలో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక మరోసారి మన దుస్థితిని గుర్తు చేసింది. ప్రపంచంలోని అత్యంత వాయు కాలుష్యం గల ఇరువై నగరాలలో పద్నాలుగు మన దేశంలోనే ఉన్నాయి. ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి అగ్రభాగాన నిలిచింది. 2.5 మైక్రో మీటర్ కన్నా తక్కువ (వెంట్రుక కన్నా సూక్ష్మం) పరిమాణం గల ప్రమాదకర రసాయన కణాలు గాలి ద్వారా ఊరిపితిత్తుల్లో ప్రవేశిస్తే ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. గుండెపోటు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, న్యూమోనియా వంటి రోగాలు ఏవైనా రావచ్చు. అయినా పాలకులు పట్టించుకోకుండా కాలం వెళ్ళబుచ్చుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఒక్క రోజులో వచ్చిపడ్డది కాదు. పరిస్థితి కండ్ల ముందే దిగజారిపోతున్నా పట్టించుకోలేదు. దేశ వాణి జ్య కేంద్రమైన ముంబై నగరమైనా ప్రభుత్వ పెద్దల దృష్టిలోకి రాకుండా ఉంటుందా! ప్రధాని మోదీకి వారణాసి గురించి తెలువదనుకోవాలా? ఈ పెద్ద నగరాలే పాలకుల కండ్లకు ఆననప్పుడు ఇక మిగతా నగరాల పరిస్థితి ఊహించుకోవచ్చు. ప్రజల జీవించే హక్కును రాజ్యాంగం గుర్తిస్తున్నది. అయినా మహా నగరాలలోనే ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదికలో కొన్ని ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను కూడా ప్రస్తావించింది. ఉదాహరణకు మన దేశంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ప్రవేశ పెట్టిన విషయాన్ని పేర్కొంది. ఈ పథకం ద్వారా రెండేండ్లలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న మూడు కోట్ల డెబ్బయి లక్షల మహిళలకు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్ ఇచ్చినట్టు వివరించింది. 2020 నాటికి ఎనిమిది కోట్ల మందికి ఈ పథకాన్ని చేర్చనున్నట్టు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించింది. కానీ బహిరంగ కాలుష్యం నియంత్రణ విషయంలో మన దేశంలో చెప్పుకోదగిన కార్యాచరణ కనిపించడం లేదు. చైనాలో కూడా కొన్ని అత్యంత కాలుష్యభరితమైన నగరాలు ఉన్నాయి. అయితే అక్కడ స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని వెల్లడించింది. అయితే ప్రపంచాన్ని పీడిస్తున్న కాలుష్యంతో పోలిస్తే వివిధ దేశాలలో తీసుకుంటున్న చర్యలు ఏ మూలకూ సరిపోవు. అమెరికాలో నగరాలకు అత్యంత స్వచ్ఛమైనవిగా పేరున్నది. మూడవ ప్రపంచ దేశాలలోని నగరాలతో పోలిస్తే కొన్ని వందల రెట్లు స్వచ్ఛంగా ఉంటాయి. లండన్, బెర్లిన్ వంటి నగరాల కన్నా కొన్ని రెట్లు పరిశుద్ధమైన గాలి అమెరికా నగరాలలో ఉంటుందని నివేదికలు చెబుతున్నాయి. కానీ ఇటీవల అధ్యక్షుడు ట్రంప్ పర్యావరణానికి విఘాతం కలిగించే విధానాలను అమలు చేయడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్యారిస్ ఒడంబడిక నుంచి వైదొలగాలని ఏ మాత్రం సంకోచం లేకుండా నిర్ణయించుకున్న ట్రంప్ అమెరికాలో పర్యావరణ పరిరక్షణ విధానాలన్నింటినీ మార్చి వేస్తున్నారు. ఇక నగరాలలో స్వచ్ఛగాలి అనేది పట్టింపు లేని విషయంగా మారింది. ఒక్క నగరమో, గ్రామమో స్వచ్ఛమైన గాలిని కలిగి ఉండటమనేది సాధ్యం కాదు. ప్రభుత్వ విధానాలు, ప్రజల జీవన విధానం వంటి అనేక అంశాలు స్వచ్ఛమైన గాలి లభించడంతో ముడిపడి ఉంటాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం కీలకమైన అంశం. పరిశ్రమలకు అనుమతి ఇచ్చినప్పుడే, కాలుష్య నియంత్రణ పట్ల కచ్చితంగా వ్యవహరించాలె. ఇప్పటికే కాలుష్యం వెలువరిస్తున్న సంస్థలపై కఠినంగా వ్యవహరించాలె. ఉదాహరణకు ఢిల్లీలో కాలుష్యానికి ఒక్క వాహనాలే కారణం కాదు. దేశవ్యాప్తంగా అడవులను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలె. కాలుష్యాన్ని కలిగించని సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాలె. శిలాజ ఇంధనాలను తగ్గించి విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టడం ఇందులో భాగమే. ప్రతి దేశం, ప్రతి ప్రాంతం అప్రమత్తమై తమ బాధ్యతలను గుర్తిస్తే తప్ప ఫలితం కనబడదు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత హారం చెప్పుకోదగిన పథకం. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అమలు చేయడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. కొత్త పంచాయతీ రాజ్ చట్టంలో గ్రామ పంచాయతీలకు ఈ పర్యావరణ పరిరక్షణ ఉగ్రవాదాన్ని మించిన పెను ప్రమాదంగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం, ప్రజలు కలిసికట్టుగా కృషి చేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం.

## యువతపై చంద్రబాబు మొసలి కన్నీరు

విజయనగరం : ముఖ్యమంత్రి చంద్రబాబు యువతను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యువత ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు గుడిశ ఈశ్వర్ కౌశిక్ అన్నారు. శనివారం కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎస్.బంగారునాయుడు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు అల్లు చాణక్య, పొట్నూరు కేశవ్‌లతో కలసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గడచిన నాలుగేళ్లుగా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యువతను మరోమారు మభ్యపెట్టే ప్రయత్నాన్ని యువత గుర్తించాలన్నారు. ప్రతీ నిరుద్యోగికి 2వేల రూపాయలు ఇస్తానన్న చంద్రబాబు, నాలుగేళ్లుగా యువతను మోసం చేసి ఇప్పుడు యువతపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇది ఎన్నిల జిమ్మిక్కు అని యువత గమనిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా నేటి వరకు 62,740 మంది జిల్లా ఉపాధి కల్పనా వారి కార్యాలయంలో నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, అందులో 14,514 మంది డిగ్రీ విద్యార్థులతో, 21,137 మంది ఇంటర్ విద్యార్థులతో నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. టిడిపి మానిఫెస్టోలో చెప్పిన విధంగానే యువతకు నాలుగేళ్లుగా రావాల్సిన 96వేల రూపాయలను ప్రతీ నిరుద్యోగి ఖాతాలో జమచేసిన తర్వాత మాట్లాడాలన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి, చంద్రబాబు ఇపుడు యువతపై కపట ప్రేమ నటిస్తున్నారన్నారు.

ప్రత్యేక హోదా విషయంలో కూడా చంద్రబాబు దొంగనాటకాలు నటిస్తున్నారన్నారు. యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి జి.వి.రంగారావు, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎంఎల్‌ఎన్ రాజులతో పాటు యువజన, విద్యార్థి విభాగం నాయకులు బోడసింగి ఈశ్వరరావు, తాడ్డి సురేష్, కరణం రమేష్, అప్పలరాజు, నాగబాబు, కరకవలస అనిల్, రౌతు భాస్కరరావు, చిన్నిరవి, రజనీ, గోవింద్, పవన్, పి.కృష్ణ, గౌతమ్, ఎస్.ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు దోచిపెడుతూ ఉంటే.. లోకేష్ దాచిపెడుతున్నారు..

### ఎమ్మెల్సీ కోలగట్ల



విజయనగరం : చంద్రబాబు దోచిపెడుతూ ఉంటే, లోకేష్‌బాబు దాచిపెడుతున్నాడని ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని ప్రజా క్షేత్రంలో చంద్రబాబు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని శాసన మండలి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం నెల్లూరులోని విఆర్‌సి గ్రౌండ్స్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన వంచనపై గర్జన దీక్షలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం ప్రజలను బూటకపు హామీలతో నమ్మించి వంచించారన్నారు. చంద్రబాబు చేసిన మోసాలను ఎండగడుతూ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రజల తరపున పోరాటం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు బిజెపితో కలసి రాష్ట్ర ప్రజలనున ఆశలపల్లకి ఎక్కించి, తాను గద్దెనెక్కి ప్రజలను అన్ని వర్గాల వారిని మోసం చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిజెపితో కాపురం చేసి, వాస్తవాలు తెలుసుకోవడానికి చంద్రబాబుకు నాలుగేళ్లు పట్టిందా అని ప్రశ్నించారు. రెండు ఎకరాల ఉన్న చంద్రబాబు 2వేలెకరాలకు ఎదిగిన వైనం ప్రజలకు తెలియంది కాదన్నారు. ఎన్నికల సమయంలో 600కు పైబడి ఇచ్చిన హామీలలో ఏ ఒక్కహామీ నెరవేర్చకపోగా ప్రజలను వంచించారన్నారు.

## ద్వారపూడిని సందర్శించిన కేంద్ర కార్యదర్శి అరుణ్ బరోకా



విజయనగరం : కేంద్ర ప్రభుత్వం తాగునీరు పారిశుద్ధ్య శాఖ సంయుక్త కార్యదర్శి నీతిఅయోగ్ విజయనగరం జిల్లా నోడల్ అధికారి అరుణ్ బరోకా శనివారం విజయనగరం మండలం ద్వారపూడి గ్రామాన్ని సందర్శించారు. ముందుగా గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి చెత్త నుండి ఎరువుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మించిన సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్‌ను తనిఖీ చేశారు. కోరాడ పైడిరాజు నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వినియోగాలను పరిశీలించారు. రూ.1.16లక్షల పంచాయతీ నిధులతో సమకూర్చిన చెత్త సేకరణ వాహనాన్ని పరిశీలించి స్వయంగా వాహనం నడిపారు. వాహనంతో ఫొటోతీయించుకున్నారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి మరుగుదొడ్లను తనిఖీ చేశారు. అంగన్వాడీ చిన్నారులు బయట మూత్ర విసర్జన చేయడం చూసి అంగన్వాడీ వర్కర్‌ను తప్పుబట్టారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో పల్లకన్నమ్మనిర్మించిన గృహనిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయానికి చేరుకొని పించన్ దారులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్య శాఖ కన్సల్టెంట్ డా.భావనాఠాకూర్, గ్రామ సర్పంచ్ వెన్ను శ్రీనివాసరావు, ప్రేరక్ ప్రద్యోత్, వెలుగు, గృహ నిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కవి సమయం

### 'విజయ రహస్యం'

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

...కవితా రచన
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : అధిక జ్యేష్ట ; తిథి :పంచమి రా.3.28; ఉత్తరాషాడ ఉ.9.41; మ.వ.2.06ల 3.52.

ఆదివారం 03-06-2018

a **మేషం** : దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

b **వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

c **మిధునం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి.

d **కర్కాటకం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

e **సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొంద గలుగు తారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

f **కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

g **తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి.

h **వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. i

**ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకుదనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

j **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం.ప్రముఖులను కలుసుకుంటారు.

k **కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవు తాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్య లెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

L **మీనం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటివారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

# హిందువుల పుణ్యస్థలి బాలి

## సంకీర్తన



అత్యధిక ముస్లిం జనాభా వున్న ఇండోనేషియాలోని బహు చక్కని దీవి బాలీ. బాలీలో అత్యధిక భాగం హిందువులే ఉన్నారు. దీన్ని దేవతల నివాసంగా పిలుస్తారు. అంత ప్రశాంతంగా, మనోహరంగా ఉంటుంది. 2.5 మిలియన్ల జనాభాలో 90శాతం హిందువులే ఉన్నారు. తమను ప్రశాంతంగా ఉండేట్టు చేయమని, ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని కోరుతూ ప్రతీ ఇంటా పూజలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. ఆ మంత్రోచ్చారణ అంతటా వినవస్తూంటుంది. ప్రతీ దేవాలయంలోనూ సాయింత్రాలు పూజలు, మంత్రాల పఠనంతో ఆధ్యాత్మిక వాతావరణం కట్టేస్తుంటుంది. పలు దేశాల నుంచీ ఎందరో పర్యాటకులు వస్తూ పోతున్నప్పటికీ ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలకు మాత్రం ఎలాంటి ఆపదా కలగలేదు. ఇక్కడి ప్రధాన మతం ఆగమ హిందూ ధర్మం. 11వ శతాబ్దంలో సుమత్రా, జావాల్లో హిందూ ప్రచారం బాగా జరగడంతో బాలీలో ఆగమ హిందూ ధర్మం ఏర్పడింది. భారతదేశం నుంచీ వచ్చిన మతమే అయినప్పటికీ బాలీలో హిందు, బౌద్ధ, జావా మతాలు ఆచారంలో ఉన్నాయి. 15వ శతాబ్దంలో జావాకు ఇస్లాం రావడంతో అక్కడి కళాకారులు, సంగీతకారులు అనేకమంది బాలీకి పారిపోయారంటారు.

**సృజన సంపన్నులు:**

బాలీ ప్రజలు ఎంతో సృజన సంపన్నులు. సంప్రదాయసిద్ధమైన శక్తి సామర్థ్యాలు ఎక్కువగా మతపరమైన కార్యకలాపాలకే వినియోగిస్తారు. రామాయణం, భారతం పట్ల అపార భక్తి శ్రద్ధలున్నాయి.వాటిలోని కథలతో ఇక్కడి ప్రజలు స్ఫూర్తి పొందుతున్నారు. ప్రతీ పండుగ, సందర్భం ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా, కళాత్మకంగా చేసుకోవడం వారి ప్రత్యేకత. ప్రతీ పనిలోను, ప్రతీ అంశంలోనూ సౌందర్యం తొణికిసలాడుతుంది. వారిది కళా దృష్టి కావడమే అందుకు కారణం.

**అందమైన పల్లె కూటా:**

బాలీలోని దిన్‌పాసార్, సింగరాజా పట్టణాలు ఎంతో బావుంటాయి. టూరిస్టులను అమితంగా ఆకట్టుకుంటున్న కూటా బాలీ విమానాశ్రయానికి సమీపంలోనే ఉంది. ఇదో కుగ్రామం. ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.1970ల నుంచీ పర్యాటకుల రాక ఎక్కువయింది. విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ తన 'సాగరిక' అనే కవిత 80ఏళ్ల క్రితం ఇక్కడ పర్యటనికి వచ్చినపుడు రాశారు. "విదేశీయునిగా నేను మొదటగా ఇక్కడికి వచ్చినపుడు ఆరాతి తీరంలో నువ్వు కూర్చుని వున్నావు. నన్ను ఆహ్వానించావు. మనం ఇద్దరం పువ్వుల్ని సేకరించాం. నేను మరోసారి వచ్చినపుడు నువ్వు వాణిజ్య రాకుమారుడివి. మళ్లీ నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించావు. దేవతలను కలిసి ప్రార్థించాం. నా ఆస్తులు తరగిపోయాయి. ఇవాళ నా వీణతో వచ్చాను.

31 vsp 05.qxd

# ఏవియన్ కళాశాలలో నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ




విశాఖపట్నం: స్థానిక మిసెస్ ఏవియన్ కళాశాలలో నవనిర్మాణదీక్ష-2018 కార్యక్రమంలో భాగంగా శనివారం నవనిర్మాణదీక్ష ప్రతిజ్ఞ జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.విజయప్రకాష్ హాజరై సిబ్బంది మరియు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల ఉత్పన్నమైన సమస్యలను అధిగమించి రాష్ట్రాభివృద్ధికి ప్రజలను భాగస్వామ్యులను చేయాలనే లక్ష్యముతో ఈ కార్యక్రమాలను జరుపుతున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమం ఈనెల 2 నుండి 8వతేదీ వరకు జరుపుతామని తెలిపారు. కళాశాల ఎన్‌సిసి అధికారి కెప్టెన్ డా.ఎన్.రామకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఆచార్య సి.హెచ్. శ్రీనివాసరావు, ఎం.ఎస్. నాయుడు, మల్లిక, ఇందిర, ఎన్‌సిసి ఆఫీసర్లు రమణరావు, కెప్టెన్ ఎన్.రామకృష్ణ, సునీత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవనిర్మాణ దీక్షలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలి

**అనంతగిరి మండల అధ్యక్షురాలు గుజ్జెల పైడితల్లి**

అనంతగిరి : మండలంలోని కొత్తూరుపంచాయతీలో పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన నవనిర్మాణ దీక్షలో అనంతగిరి మండల అధ్యక్షురాలు గుజ్జెల పైడితల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఆమె మాట్లాడుతూ నవనిర్మాణ దీక్షలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో అనంతగిరి తహశీల్దార్ లింగయ్య, సర్పంచ్ దుడ్డుసోములు, వీఆర్వో పటాసి శంకర్రావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్‌బాబు భీమిలి డివిజన్‌లో 25 మరియు 26వ వార్డులలో 56 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, నమ్మి శ్రీరాములు, బర్ల రాయులు, కోనాడ నారాయణ రావు, కోలా అప్పారావు, యోగి, సంజీవరావు, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నవనిర్మాణ దీక్షలు ప్రారంభం



గొలుగొండ : మండలంలో పలు గ్రామాల్లో నవనిర్మాణ దీక్ష కార్యక్రమాలు ప్రారంభించారు. గొలుగొండ, చీడిగుమ్మల, పాకలపాడు, పప్పుశెట్టిపాలెం, పాతమల్లంపేట, కొమిర, పుత్తడి గైరంపేట, గుండుపాల గ్రామాల్లో శనివారం ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పాలకవర్గాల ఆధ్వర్యంలో నవనిర్మాణ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుర్ల బాబ్జి, ఎంపిడిఒ ఎంవి.సువర్ణ రాజు, తహశీల్దార్ పి.అంబేద్కర్, వ్యవసాయాధికారి మధుసూధన రావు పలు గ్రామాల సర్పంచ్‌లు ప్రసంగించారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాగస్వామ్యం ఎంతో ముఖ్య మన్నారు. వారం రోజుల పాటునిర్వహించే ఈ కార్య క్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టితో పరిష్కారానికి ఈ నవనిర్మాణ దీక్ష కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇతర దేశాలు వెళ్ళాలనుకునేవారు ఏజెంట్‌లను నమ్మి మోసపోవద్దు



విశాఖపట్నం: అబుదాబి-దుబాయి మరియు ఇతర దేశాలలో కొరియన్ కంపెనీ హుండయ్‌లో ఉద్యోగాలు ఉన్నాయని వెస్కో రోబోటిక్ వెల్డింగ్ ఇనిస్టిట్యూట్, ఆటోనగర్ యొక్క ఏజెంట్ ఎల్.డి.ప్రసాద్ నమ్మించి, సదరు బాధితులు మొత్తం 50మంది నుండి సుమారు రూ.65,000 నుండి రూ.80,000 వరకు ఒక్కొక్క బాధితుడి నుండి వసూలు చేసి వాళ్ళకి హుండయ్ కంపెనీ నియామక ఉత్తర్వులు ఇచ్చి అబుదాబి ఏప్రిల్ 3,5,6, 8వ తేదీలలో పంపారు. సదరు బాధితులు అక్కడకు వెళ్లిన తరువాత సప్లై కంపెనీ హారిజన్ ఇంటర్నేషనల్ రెక్యూర్‌మెంట్స్ వాళ్ళు బాధితులను అక్కడ రిసీవ్ చేసుకున్నారు. తరువాత బాధితులకు అనుమానం వచ్చి కంపెనీ వాళ్ళను అడుగగా దానిని వాళ్ళు మాకు సంబంధం లేదు. మాకు సివిల్ వర్క్ పని ఉంది. దానికి హెల్పర్స్ కావాలి, దాని కోసం మేము మిమ్మల్ని తీసుకొచ్చాము అని చెప్పగా బాధితులు ఏజెంట్‌ని సంప్రదించగా, ఏజెంట్ ఏదో ఒక కంపెనీలో మీరు పనిచేయండి అని 3నుండి 6నెలలలో మిమ్మల్ని ఇండియా తీసుకునివచ్చే ఏర్పాట్లు చేస్తాను అని చెప్పి ఫోన్ పెట్టేశాడు. బాధితులు మేము స్వదేశానికి వెళ్ళిపోతాం అని చెప్పడంతో కంపెనీ వారు మేము మీ మీద చాలా డబ్బులు ఖర్చు చేసి తీసుకుని వచ్చాము. మా డబ్బులు ఇచ్చాకనే మిమ్మల్ని విడిచిపెడతాము అన్నారు. చివరకు ట్విట్టర్ ద్వారా విశాఖపట్నం పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసువారు వెంటనే స్పందించి వాళ్ళ వివరాలు తీసుకుని అక్కడ కంపెనీ వారితో బాధితులను తిరిగి తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేసి ఏజెంట్ వాళ్ళదెగ్గరికి పంపి వాళ్ళని ఇండియాకి తీసుకురావడం జరిగింది. ఇతర దేశాలు వెళ్ళాలనుకునేవారు గమనించి ఆ ప్రకారం మోసపోవద్దని పోలీస్ వారి విన్నపం.

# కేంద్ర ప్రభుత్వము హామీలు నేరవేర్చడములో విఫలం

**జడ్పీటీసీ పైల జగన్నాధరావు**



పరవాడ: రాష్ట్రప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవనిర్మణ దీక్ష మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో గలపంచాయతీ కార్యాలయాల్లో నవ నిర్మాణ దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. తాణం గ్రామ పంచాయతీ కార్యా లయంలో నవ నిర్మాణ దీక్షకు ముఖ్య అతిథిగా స్థానిక జడ్పీటీసీ పైల జగన్నాధ రావు హాజరై అతని చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ముందుగా ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరము జడ్పీటీసీ పైలా జగన్నాథ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హేతుబద్ధత లేకుండా విభజించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు తీర్చకుండా బీజేపీ పార్టీ నమ్మక ద్రోహం చేసిందని మండి పడ్డారు.

2014 సంవత్సరం జూన్ 2వతేదీ రాష్ట్రానికి చీకటి రోజుని పైల వ్యాఖ్యా నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చ్ఁండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగభృతి గోడ పోస్టల్ ఆవిష్కరణ



భీమునిపట్నం : భీమిలి గంటా క్యాంపు కార్యాలయంలో శనివారం భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరుద్యోగ భృతి పై పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థి కంగా ఇబ్బందిలో ఉన్న నిరుద్యోగు లకు నిరుద్యోగ బృతి ఇవ్వడం ఈ కార్యక్రమంలో భీమిలి, తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్లు గంటా నూకరాజు, కొప్పల రమేష్ భీమిలి డివిజన్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్ టి.డి.పి.నాయుకులు పి.యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, దాసరి వెంకటేష్, ఎం.సంజీవ్, కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన నవనిర్మాణ దీక్ష



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 1వ వార్డు వికాస్ భవనం వద్ద నవనిర్మాణ దీక్షలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) ముఖ్యమంత్రి సందేహాన్ని వివరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని కూడా వివరించి చెప్పారు. వార్డులోని ప్రజ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా వార్డులోని గర్భిణీలకు సీమంతాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.సూర్యారావు, ఏఎస్పీ ఆరీఫ్‌హఫీజ్, సిఐ సింహాద్రినాయుడు, మత్స్యశాఖాధికారి నిర్మల, మున్సిపల్ కౌన్సిలర్లు చెరుకూరి సత్య నారాయణ, బంగార్రాజు, మాకిరెడ్డి విజయ్ కుమారి, పైల గోవింద, నేతల కృష్ణ, లాలం వరహాలమ్మ, చిటికెల సరోజిని, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా వేములపూడి, ధర్మసాగరం పంచాయతీల్లో ఎంపిపి సుకల రమణమ్మ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వేములపూడి సర్పంచ్ బోళెం కుమారిలక్ష్మి, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, ఎంఇఒ సాయి శైలజ, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ బిహెచ్‌వి.రమణబాబు, కార్యదర్శి రాజశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల వంటావార్పు, ర్యాలీ



ర్యాలీ చేస్తున్న తపాలా ఉద్యోగులు

నాతవరం : తపాలా ఉద్యోగులు కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని శనివారం నాతవరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి డివిజన్ జిడిఎస్ జేఏసి సెక్రటరీ లాలం శ్రీనివాస్ మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులోని సానుకూల సిఫారసులను వెంటనే అమలుపర్చాలన్నారు.

గత 10 రోజు లుగా ఆందోళన చేస్తునప్పటికీ స్పందించక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల నాయకులు ఎస్ఎస్. నాయుడు, వేములపూడి నాయకులు బెన్నయ్య, కేడిపేట ఇ.అప్పారావు, డాక్‌సేవకుల సంఘం మండల అధ్యక్షులు కూనిశెట్టి జోగిరాజు, సెక్రటరీ రమణ, గ్రామీణ ప్రాంత బ్రాంచ్ డాక్‌సేవకులు పాల్గొన్నారు.



**అనకాపల్లి మండలంలో పిసినిగాడ పంచాయితీలో శనివారం నవనిర్మాణ దీక్ష కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాడి కమలాదేవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కెఎల్‌ఆర్టీ కుమారి, పంచాయితీ సెక్రటరీ, లక్ష్మీదేవి, పంచాయితీ సిబ్బంది, సాక్షర్ భారత్ కో ఆర్డీనేటర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, తదితరలు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.**

## ప్రారంభమైన నవనిర్మాణ దీక్షలు

భీమునిపత్నం : నేటి నుంచి నవనిర్మాణ దీక్ష కార్యక్రమాలు తగరపువలసలో ప్రారంభమయ్యాయి. జోనల్ కమీషనర్ బి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం 1 నుంచి 7వవార్డులకు గాను చిట్టివలస జ్యూట్ మిల్ కళ్యాణ మండపంలోను, 8నుంచి 13, 28వార్డులుకు సరస్వతి ఎయిడెడ్ పాఠశాలనందు జరిగాయి. అలాగే భీమిలి లోను ఎగువపేట, కళ్యాణ మండపంలో లో తోటవీధి కళ్యాణ మండపంలో ను నవనిర్మాణ దీక్ష కార్యక్రమం భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు , గంటా ప్రతినిధి విజయ్ బాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఇందుకు గాను ముంధు గా అధికారులు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ప్రతిజ్ఞ చేసారు. ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి ,తగరపువలస డివిజన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పలరమేష్, జోనల్ కార్యాలయం ఎ.ఇ ఈశ్వర్రావు,ఆర్. ఐ రాజు, టీడీపీ నాయకులు చిలకా నర్సింగరావు,రవ్వ వెంకటరావు, , పి. యోగి, కాసరపు నాగరాజు,గిడుతూరి శ్రీనివాసరావు ,పోలిరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి 21గ్రామ పంచాయతీ లో నవనిర్మాణ దీక్షలు ఎమ్డీవో ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి యరబాల కృష్ణవేణి,జడ్పీటీసీ సరగడ అప్పారావు, రూరల్ మండలం అధ్యక్షుడు రాజు, సర్పంచ్ లు, ఎమ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి ఆలయంలో మంత్రి కుటుంబీకులు ప్రత్యేక పూజలు



నర్సీపట్నం : నర్సీపట్నం ఉత్తరవాహినిలో శ్రీశ్రీశ్రీ సత్యనారాయణస్వామి ఆయలంలో శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబీకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి పద్మావతి, తనయుడు విజయ్‌బాబు, కోడలు సువర్ణ, రెండో కుమారుడు రాజేష్‌బాబు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి పివిఎస్ఎన్.రాజు



మాట్లాడుతున్న పివిఎస్ఎన్.రాజు

రావికమతం : రాజన్న ఫౌండేషన్ అధినేత పివిఎస్ఎన్. రాజు జనసేన పార్టీలోకి వెళుతున్నట్లు ప్రకటించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ప్రజల పట్ల ఆయనకున్న అవగాహన నిజాయితీలో కూడిన పరిపాలన విలువలతో కూడిన రాజకీయం చేయాల్నడే పవన్ కళ్యాణ్ ఆశయమన్నారు. ఆయనకు ప్రజల పట్ల ఉన్న అంకితభావం ప్రజలకు ఏదో చేయాలనే తపన పట్ల ఆకర్షితుడినై జనసేన పార్టీలో చేరడానికి కారణమని ఆయన తెలిపారు. రాజన్న ఫౌండేషన్ స్థాపించి గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండటమే తనకు ఇష్టమని, ఈ లక్షణాలను గమనించిన పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీలోకి రావాలని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో చంద్రబాబునాయుడు విఫలమయ్యారన్నారు. రెండు మూడు రోజుల్లో జరిగే చోడవరం పవన్‌కళ్యాణ్ పర్యటన విజయవంతంచేయాలని కోరారు.

## కొయ్యూరులో నవనిర్మాణ దీక్షలు ప్రారంభం



కొయ్యూరులో ర్యాలీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో నవనిర్మాణ దీక్షను శనివారం ప్రారంభించారు. రాజేంద్రపాలెం వద్ద ర్యాలీ నిర్వహించారు. ముందుగా అధికారులందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నవనిర్మాణ దీక్ష సారాంసాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిడిఒ ఇమ్మానుయేల్, తహశీల్దార్ రమాదేవి, సర్పంచ్ కృష్ణకుమారి, విఆర్ఒ హంసాదేవి పాల్గొన్నారు.

## వైస్ ఎంపిపిని పరామర్శ

కొయ్యూరు: ఇటీవల వైస్ ఎంపిపి రాజేశ్వరి భర్త మృతి చెందటంతో అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా సుధాకర్ ఆమెను పరామర్శించారు. పార్టీ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## పేదలకు సహాయ చెక్కులు పంపిణీ

చీడికాడ: పేదలు అనారోగ్యం కారణంగా కలిగిన ఆర్ధిక ఇబ్బందులు నుంచి విముక్తి పొందడానికి సహాయ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. ఆయన తన కార్యాలయంలో 28మందికి సుమారు రూ.8.81 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మచ్చిరాజు, కొండతల్లి, సర్పంచ్ అప్పల నర్సగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈతల పోటీలలో క్రీడాకారుల ప్రతిభ




యానాం : పుదుచ్చేరిలో జరిగిన ఈతల పోటీలలో సాయి క్రీడాకారులు ప్రతిభ కనభర్చి పలు పతకాలు కైవసం చేసుకున్నట్లు సాయి శిక్షణా సెంటర్ ఇన్చార్జి రాయుడు తెలిపారు. సాయి క్రీడాకారుడు డి. రుచి వెంకట సాయి నాద్, ఎం. కుమార్ బాబు, డి. మహేష్బాబు, సిహెచ్ మనోజ్, పి. ప్రేమకుమార్, ఎం. రాజు, ఎం సునందన బాబు, పి. సోనిక, ఎన్ఎస్ఆర్ మోహన్ కుమార్, ఎస్ పూజితలు పలు విభాగాలలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలు సాధించారన్నారు. ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించిన డి. వెంకటేష్, కె.బి. స్పందన డి. సంపత్కుమార్ యాదవ్లు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ జూనియర్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీటిలో వెంకటేష్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 100 మీటర్ల బ్యాక్స్ట్రోక్, 50 మీటర్ల ఫ్రీస్టైల్, 100 మీటర్ల ఫ్రీస్టైల్లో ప్రథమ స్థానం సాధించారన్నారు. కె.బి. స్పందన 50, 100, 200 మీటర్ల బెస్ట్ స్ట్రోక్లో, 50 మీటర్ల ఫ్రీస్టైల్లో ప్రథమ స్థానాన్ని సాధించారన్నారు. సంపత్ కుమార్ యాదవ్ 100, 200 మీటర్ల ఫ్రీస్టైల్లో తృతియ స్థానాన్ని, 100, 50 మీటర్ల ఫ్లై స్టైల్లో ద్వితియ స్థానాన్ని కైవసం చేసుకున్నాడన్నారు. ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను కోచ్లు అభినందించారు.

## ఉండూరు - అచ్చంపేట
# జంక్షన్ రోడ్డుకు రూ. 5 కోట్ల నిధులు
### నవ నిర్మాణ దీక్షలో డిప్యూటీ సిఎం చినరాజప్ప



సామర్లకోట : సామర్లకోట మండలంలోని ఉండూరు - అచ్చంపేట జంక్షన్ రోడ్డు పనులకు రూ. 5 కోట్లు మంజూరు అయినట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారంనాడు ఉండూరు గ్రామంలో జరిగిన నవనిర్మాణ దీక్షలో మంత్రి పాల్గొంటూ ఈ రోడ్డు నిర్మాణం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. రాష్ట్ర విభజన ప్రకటన చేసిన జూన్ 2వ తేదీ నుండి ప్రతియేటా నవ నిర్మాణ దీక్ష రాష్ట్రంలో అమలుచేస్తున్నామని, ప్రజా సమస్యల సరిష్కార దిశలో నవ నిర్మాణ దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరుచేస్తున్నామన్నారు. ఉండూరు గ్రామంలో సామాజిక భవనం, ఎస్సి కాలనీలో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఈ నవ నిర్మాణ దీక్ష వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు వివిధ అంశాలపై మేధావులు, నిపుణులతో చర్చలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉండూరు గ్రామం భవిష్యత్లో మంచి అభివృద్ధి చెందతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళాప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, జడ్పిటిసి జి. విజయలక్ష్మి, ఎడిఒ వి. విశ్వేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కె. సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు కె. వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో నవ నిర్మాణ దీక్షా కార్యక్రమం ప్రారంభం



ఆలమూరు : ఆలమూరు మండలంలోని 18 గ్రామాలలో శనివారం ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాలు వద్ద ఆయా గ్రామ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో నవ నిర్మాణ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల పరిధి బడుగువానిలంకలో ఎంపిడిఓ నాతి బుజ్జి, మండల కేంద్రం, ఆలమూరులో తహశీల్దార్ కె.పద్మావతి, చొప్పెల్లలో ఈఓపిఆర్డి పి.బొజ్జి రాజు, జొన్నాడలో మండల ఇంజనీరింగ్ అధికారి పి.రంగనాయకులు, మిగిలిన గ్రామాలలో ఆయా గ్రామ ప్రత్యేకాధికారులు సందర్శించి ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులచే ప్రార్ధనతో ప్రారంభించి ప్రతిష్ట చేయించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ విఆర్వోలు, కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజుకి చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె
### కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని డిమాండ్

పిఠాపురం : కమిటీ నివేదిక అంది 19 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకుండా కుంటిసాకులతో కాలాన్ని వృధా చేస్తున్నారని గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసారు. గత 12 రోజులుగా పోస్టల్ ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఈసందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ ఈ సమ్మెలో స్తంభించిన తపాల సేవలను తిరిగి పునరుద్ధరించాలంటే గౌరవనీయులైన శ్రీ కమలేశ్ చంద్ర గారి రిపోర్టును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిఠాపురం ప్రధాన పోస్ట్ ఆఫీస్ వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులు మీడియాతో మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తే వెంటనే విధుల్లోకి చేరుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ డాక్ ఉద్యోగులు జాయింట్ ఏక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తల అందోళన

తాళ్లరేవు: తాళ్లరేవులో ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. గత ఆరు నెలలనుంచి ఆశా కార్యకర్తలకు పారితోషికం అందకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆశా కార్యకర్తలు ఆందోళన బాట పట్టారు. పారితోషికం కోసం పిహెచ్సి సిబ్బందిని అడిగితే పట్టించుకోవడంలేదని పనిచేసిన కాలానికి ఆన్లైన్ ద్వారా బ్యాంక్కు వస్తున్న నగదుకు ఎటువంటి పొంతనా ఉండటంలేదని ఆశా కార్యకర్తలు ఆందోళన వ్యక్తంచేశారు, ఈ సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించి పారితోషికాన్ని విడుదలచేసి ఆదుకోవాలని అధికారులను కోరారు.

## సాయి కేంద్రంలో ఆహ్వాన కబాడి పోటీలు

యానాం : భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ శిక్షణా కేంద్రం (సాయి) ఏర్పాటుచేసిన ఈ నెల 6 వ తేదీ నాటికి మొదటి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో ఆహ్వాన కబాడి పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇన్ఛార్జి రాయుడు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు సాయి శిక్షణా కేంద్రాలకు చెందిన కబాడి జట్లు కొల్లం, చెన్నై, ముంబాయి, సాలం, పుదుచ్చేరి నుండి వస్తున్నాయని యానాం జట్టు దీనిలో పాల్గొంటుందని తెలిపారు. కొత్తగా రూ. 5 లక్షలతో సాయి కొనుగోలుచేసిన మేట్లపై పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మందుబాబులపై కఠిన చర్యలు తప్పవు

పెద్దాపురం : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, నియమాలను ధిక్కరించే మందుబాబులపై తగిన చర్యలు తీసుకోబడునని పెద్దాపురం ఎక్సైజ్ సిఐ నాగభూషణం అన్నారు. పెద్దాపురం సర్కిల్ పరిధిలో 29 బ్రాందీషాపులు కలవని అదేవిధంగా పెద్దాపురం పట్టణంలో 13, రూరల్ -4 గండేపల్లి - 5, జగ్గంపేట- 6, రంగంపేట - 4 బ్రాందీషాపులు కలవని తెలిపారు. వీటిపై నిరంతరం పర్యవేక్షణ చేయబడుచున్నదని, నిబంధనలకు విరుధంగా బ్రాందీషాపులు నడపడం మద్యం సేవించి సమాజంలో అసభ్యంగా ప్రవర్తించే వారిని ఉపేక్షించే ప్రశ్నేలేదని, కఠిన చర్యలు తీసుకోబడునని సిఐ తెలిపారు.

## నేటి నుండి టిడిపి నవనిర్మాణ దీక్ష

పెద్దాపురం : తెలుగుదేశం పార్టీ జూన్ 2 నుండి ప్రారంభించిన నవ నిర్మాణ దీక్ష కార్యక్రమం స్థానిక మరిడమ్మ అమ్మవారి దేవస్థాన సమావేశ మందిరంలో చైర్మన్ రాజా సూరిబాబు రాజు అద్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞకు హాజరైన వారందరి చేత చెప్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోకిన ప్రభాకరరావు, విజ్జపు రాజశేఖర్, కురుపూరి రాజు, రంది సత్యనారాయణ, కమీషనర్ శేషాద్రి, మునిసిపల్ సిబ్బంది, డోక్రా మహిళలు పాల్గొన్నారు.


## ఘనంగా నవ నిర్మాణ దీక్ష ప్రోగ్రామ్

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామపంచాయతీకి ఆవరణములో నవ నిర్మాణ దీక్ష ప్రోగ్రామ్ మండల స్పెషల్ ఆఫీసర్ గోపిచంద్,ఎమ్ పిడివో శ్రీనివాస్, సర్పంచి రాజాల.గంగాభవాణి ఆద్వర్యంలో నవ నిర్మాణ దీక్ష ప్రోగ్రామ్ గురించి స్క్రీన్ మీద వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన సమయంలో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఆతర్వాత నాలుగేళ్లు గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని రెండంకెల వృద్ధి రేటు సాధించినా తలసరి ఆదాయంలో మాత్రం ఇంకా మనం ఇంకా వెనుకబడే ఉన్నామని పొరుగు రాష్ట్రాలతో పోల్చితే ఇంకా చాలా అభివృద్ధి సాధించాల్సి ఉందని అన్నారు. విభజన హామీలకు సంబంధించి కేంద్రం ఏ మాత్రం సహకరించక పోయినా నాలుగేళ్లలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ప్రజలకు అంకితం చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, న్యాయవాది రాజాల. చిట్టిబాబు, బలువు. రాంబాబు, పలివెల.సతీష్, మడ్డు. వీరబాబు, అనసూరి.లక్ష్మి, అంగనవాడీ కార్యకర్తలు, ఎయన్ఎమ్లు మరియు డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణాకు ట్రాక్టర్లకు కూడా అనుమతి ఇవ్వాలి

ఆలమూరు : మండల పరిధి, జొన్నాడ ఇసుక ర్యాంపులో ఇసుక రవాణాకు ట్రాక్టర్లుకు కూడా అనుమతి ఇవ్వాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని ట్రాక్టర్ల యజమానులు సుమారు 30 మంది వైయస్సార్సిపి రాష్ట్ర నాయకులు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ సభ్యులు ఎంపిడిఓ నాతి బుజ్జి, తహశీల్దార్ కె.పద్మావతిని కోరారు. మండల పరిధిలో వున్న తమ ట్రాక్టర్లకు ఇసుక ఎగుమతి చేయకుండా లారీలకు ఇవ్వడంతో వారు తమ జీవనోపాధిని కోల్పోతున్నట్లు, కావున ట్రాక్టర్లకు ఇసుక ఎగుమతికి అనుమతి ఇవ్వాలని ప్రభాకరరావు డిమాండ్ చేసారు. మండల పరిధిలోని స్థానికులుగా గుర్తించడానికి ట్రాక్టరు ఓనర్ను ఆధార్ కార్డులు, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నకళ్లు ఇవ్వాలని త్రిసభ్య కమిటీ చర్చించి వారంలో రెండు రోజులు ట్రాక్టర్లు ఎగుమతికి అనుమతినిస్తామని వారు హామీ ఇచ్చారు.

## నరసింగాపురంలో ఘనంగా నవనిర్మాణ దీక్ష



పిఠాపురం : రాష్ట్రవిభజన చేపట్టిన హామీలు మరియు చట్టాలు సాధించుటకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవనిర్మాణ దీక్ష నరసింగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఓలేటి పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. నోడల్ అధికారిగా డీ.వెంకటేశ్వరరావు, టీం లీడర్గా వీ.ఆర్.ఓ యస్.రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఎదుర్కొంటున్న రెవెన్యూ లోటు, ప్రత్యేక హెూదా సాధన, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు, కడప ఉక్కు కర్మాగారం, దుగ్గ రాజు పట్నం రేవు ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టుకై కేంద్రం పూర్తి నిధులు విడుదల చేయాలని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింగాపురం పాఠశాల హెచ్.ఎం సి.హె.వి.వీ సత్యనారాయణ పలువురు అధికారులు పాల్గొని నవనిర్మాణ దీక్ష ప్రతిజ్ఞను గ్రామస్తులచే చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# జిప్మార్లోని రోగులకు పరామర్శ



యానాం : పుదుచ్చేరిలోని జిప్మార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరామర్శించారు. శనివారం ఉదయం జిప్మార్లో చికిత్స పొందుతున్న యానాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఎ సిరాజ్దీన్ను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను చికిత్సపై ఆరా తీసి వివరాలను తెలుసుకున్నారు. వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న సావిత్రినగర్, దరియాలతిప్పకు చెందిన రోగులను పరామర్శించి వారి ఆరోగ్యంపై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు రోగులపై చూపే శ్రద్ధను రోగుల బంధువులను అడిగి తెలుసుకున్నారు. జిప్మార్ డైరెక్టర్ వివేకనందను మర్యాదపూర్వకంగా కలిశారు. పుదుచ్చేరి స్పెషల్ యునిట్, కారైకల్, యానాం యూనిట్ల ఏర్పాటుపై పలు అంశాలను చర్చించారు. యానాంకు చెందిన రోగులపై వారికి అందిస్తున్న చికిత్స పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించవలసిందిగా డైరెక్టర్లను కోరారు. వీటిలో ముఖ్యంగా జూలై నెలాఖరుకు జిప్మార్ క్యాన్సర్ బృందాన్ని యానాం పంపించి రోగులకు వైద్యం అందించవలసిందిగా మంత్రి మల్లాడి కోరారు. ఈ కార్యక్రమంలో జిప్మార్ ఎంఎస్ బాలచంద్రన్, జిప్మార్ డీన్ నగి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకుని జంట ఆత్మహత్య



ఎస్.రాయవరం : విశాఖజిల్లా ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో అత్తి వీర్రాజు, సారిపల్లి వెంకటలక్ష్మి అనే జంట ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేగింది. స్థానికుల వివరాల ప్రకారం అత్తి వీర్రాజు ఎస్ రాయవరం మండలం అడ్డరోడ్డు తిమ్మాపురం గ్రామంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి 8 సంవత్సరాల క్రితం గాజువాకకి చెందిన యువతితో వివాహం అయ్యింది. ఈ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే భార్యాభర్తలు తరచూ గొడవలుపడుతుండటం, తీవ్ర మనస్పర్ధలు కారణంగా పిల్లలను తీసుకుని రెండు సంవత్సరాల క్రితం విశాఖ గాజువాకలో గల పుట్టింటికి వెళ్ళిపోయింది. కాగా వీర్రాజుకి రెండు సంవత్సరాల నుంచి ఎస్ రాయవరం మండలం ధర్మవరం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి అనే యువతితో వీర్రాజు వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. కాగా సోమవారం ఉదయం వెంకటలక్ష్మి తన స్వగ్రామం ధర్మవరంలోని వారింటి నుంచి వెళ్ళిందని వెంకటలక్ష్మి వాళ్ళ అమ్మమ్మ తెలిపింది. అయితే అప్పటినుంచి వాళ్ళమ్మమ్మ, బంధువులు వెంకటలక్ష్మి జాడకోసం వెతుకుతున్నప్పటికీ ఆచూకీ లేదు. శనివారం ఈరోజు అడ్డరోడ్డు తిమ్మాపురం గ్రామంలో వీర్రాజు ఇంటినుంచి దుర్వాసన వస్తున్నట్లు చుట్టు పక్కలవారు గమనించి ఈరోజు పోలీసులకు సమాచారం అందించారు. ఉరి వేసుకుని వేళాడుతున్న వీరి శవాలు దుర్వాసన రావడం, శరీరం నీలం రంగులోకి మారడంతో వీరి మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నవి. మృత దేహాలను పోష్టుమార్టం నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించిన ఎస్ రాయవరం పోలీసులు కేసునమోదు చెసి దర్యాప్తు చేస్తున్నారు.

# జెడ్పి సమావేశంలో జరిగిన సంఘటన దురదృష్టకరం
### ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి




రావులపాలెం : కాకినాడ జిల్లా పరిషత్ సమావేశంలో చోటుచేసుకున్న సంఘటన దురదృష్టకరమని ఆరోపణలకు ప్రత్యారోపణలు చేయటం వాస్తవం అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నెల 24 న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా పరిషత్ సమావేశపు "సాక్షిగా" జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్ చైర్మన్, కళ్ళ ఎదుట జరిగిన వాగ్వేదమే తప్ప శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గదిలో జరిగిన సమావేశం కాదని, ఇది బహిరంగంగా జరిగిన చర్చే అని, నాపై నా కుటుంబంపై నిందారోపణలు చేసిన నేపద్యంలో సహనం కోల్పోయిన మాట వాస్తవ మేనని ఆయన వాపోయారు. శాసన సభ్యునిగా బడుగు, బలహీన వర్గాలేకాకుండా అన్ని వర్గాల వార్ని చూసుకోవలసిన బాధ్యత తనపై ఉందని, నియోజక వర్గ శాంతి భద్రతల దృష్ట్యా అభివృద్దే ధ్యేయంగా ఇటువంటి సంఘటనలు దురదృష్టంగా భావించి అభివృద్ధి విషయంలో కలపుగోలుతనం కలిగి ముందుకు వెళతానని అన్నారు. ఆయన వయస్సులో పెద్ద, నేను వయస్సులో చిన్న వాడిని అయినందున నియోజక వర్గ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఒకమెట్టు దిగడం జరిగిందని అన్నారు. జెడ్పిటిసి సాకా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జెడ్పి సమావేశంలో జరిగిన వాస్తవ సంఘటనలు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్పిపి కోట చెల్లయ్య, వైస్ ఎమ్పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, బొక్కా వెంకటలక్ష్మి, గొల్లపల్లి డేవిడ్ రాజు, తమ్మన శ్రీనివాస్, మద్దూరి బంగారం, ఎమ్పిటిసిలు కొండేపూడి రామకృష్ణ, జవ్వాది రవిబాబు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పరిశోధనకుగాను గండ్రేటి వెంకటరామకృష్ణారావుకు

## డాక్టరేట్ ప్రదానం



గాజువాక: విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న గండ్రేటి వెంకటరా మకృష్ణా రావుకు ఆంధ్ర యూనివర్శిటీ "డాక్టరేట్" ను ప్రకటించింది. ఆంధ్రాయూనివర్శిటీ, డిపార్టు మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్‌లో ప్రొఫెసర్ జాలాది రవి అద్వర్యంలో "కార్పొరేట్ షోషల్ రెస్పాన్స్‌బిలిటీ ఇన్ బ్యాంకింగ్ సెక్టార్ ( ఎ స్టడీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు సెలెక్టెడ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ఇన్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్, ఆంధ్రప్రదేశ్)" అనే అంశంపై పరిశోధన చేసారు.

ఈ సంధర్బంగా డాక్టర్ గండ్రేటి వెంకటరామకృష్ణారావు మాట్లాడుతూ తన విజయానికి తోడ్పిడిన తల్లిదండ్రులకు, అత్తమామలకు, ప్రొఫెసర్ జాలాది రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.

తనను ప్రోత్సహించి, సహాయ సహకారాలను అందజేసిన విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.శేషారావు, మేనేజ్‌మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఆయనకు విజ్ఞాన్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్, డీన్ ఎడ్మిన్ డాక్టర్ పి.ఎస్.రవీంద్ర, తోటి అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# బాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది

## మోదీ, చంద్రబాబులు ప్రజలను మోసం చేశారు



విశాఖపట్నం : మోదీ, చంద్రబాబులు ప్రజలను మోసం చేశారని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర శనివారం దక్షిణ నియోజకవర్గం పూర్ణామార్కెట్ దరి దుర్గాలమ్మ గుడి నుండి రామకృష్ణా థియేటర్ మీదుగా సరస్వతి పార్కు వరకు జరిగింది. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ అధికారంలో రాకముందు నరేంద్రమోదీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మబలికి నాలుగు సంవత్సరాలు పూర్తయినా కూడా హోదా ఇవ్వకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. నాలుగేళ్లు బీజేపీతో అంటకాగి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబునాయుడుకి హోదా గుర్తుకొచ్చిందని ఎద్దేవా చేశారు. నాలుగేళ్లు బీజేపీతో ఉండి సాధించలేనిది ఈ సంవత్సర కాలంలో ఏం సాధిస్తారని చంద్రబాబును ప్రశ్నించారు. మోదీ పాలనలో దేశం వెనుకబడిపోయిందని చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రైల్వే జోన్ ప్రకటించకుండా మోదీ, చంద్రబాబులు ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. నాలుగు సంవత్సరాల్లో దక్షిణ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అంతా అభివృద్ధి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి రోజు వచ్చిందని రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీలు బీజేపీ, టీడీపీలకు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కూడా దేశ ప్రజలు మనశ్శాంతిగా ఉండలేకపోయారని అన్నారు. రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదా ఇవ్వలేదు. విభజన చట్టాన్ని అమలు చేయలేకపోయారు. కనీసం విశాఖపట్నానికి రైల్వే జోన్ కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. నోట్లు రద్దు చేసి దేశ వ్యాప్తంగా సామాన్య ప్రజల ఉసురుపోసుకున్న ఘనత మోదీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రధాన మంత్రిగా దేశానికి మోదీ చేసింది శూన్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, వజ్జిపర్తి శ్రీనివాస్, జగ్గపల్లి అప్పలరాజు, ఉత్తర నియోజకవర్గం బాధ్యురాలు గుంటూరు భారతి, బీసీ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్, కంటుమచ్చు తాతారావు, నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు శ్రీను, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్ రామారావు, ప్రధాన కార్యదర్శి శివకుమార్, గుత్తుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కదిరి అప్పారావు, కొప్పుల వెంకటరావు, నగర కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ పెంటపల్లి సత్యనారాయణ, కొక్కిర నూకరాజు, గుడివాడ శ్రీను, ఉరికూటి నారాయణరావు, ఉరికూటి అప్పలనాయుడు, లింగం శ్రీనివాస్, గౌరీశంకర్, కాండ్రేగుల రూప పాల్గొన్నారు.

### జగన్, పవన్‌వి కుమ్మక్కు రాజకీయాలు : దేవినేని

అమరావతి: ప్రతిపక్ష నేత జగన్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై మంత్రి దేవినేని ఉమ మండిపడ్డారు. బీజేపీతో జగన్, పవన్ కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ నిధులన్నీ ధొలేరాకు తరలిస్తుంటే.. జగన్, పవన్ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. జగన్ మీడియాకు కోట్ల విలువైన కేంద్ర ప్రకటనలు వస్తున్నాయని ఆరోపించారు. జగన్‌కు ఇరిగేషన్ క్లాసులు అవసరమని చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు నిర్వాసితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans Mortgage Loans Home Loan s Personal Loans and Pvt. Loans
94902 33750


# నిరాశావాదంతోనే బాబు విమర్శలు చేస్తున్నారు



విశాఖపట్నం : విశాఖ నగర బీజేపీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర MLC పి వి ఎన్ మాధవ్ ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోశారు. శనివారం నవనిర్మాణ దీక్ష పేరేదైనా ప్రాంతమేదైనా అదేమాట అదేపాట. ప్రధాని మోడీని విమర్శించడం, బీజేపీని తిట్టడం తప్ప ఇంకేమి లేదు. చంద్రబాబు నిరాశావాద దృక్పథంతో బీజేపీని తిడుతూ ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఆశావాద దృక్పథంతో అభివృద్ధి చెందుతూ ముందుకు పోతోంది. నమ్మక ద్రోహం, కుట్ర రాజకీయాలు, వెన్ను పోటు పాదాలకు నిదర్శనం చంద్రబాబు.

నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పేదలకు ఇల్లు, దళితులకు భూమి ఇవ్వకపోవడం, కాపు రిజర్వేషన్ వంటి హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం చంద్రబాబు మోసపూరిత రాజకీయాలకు స్వస్తి పలకాలి అని పిలుపు నిచ్చారు.

బెల్టు షాపుల రద్దు, ప్రజా వ్యతిరేక జన్మభూమి కమిటీలు, ఇంటికో ఉద్యోగం, బీసీ, ఎస్సీ, కాపుల మధ్య గొడవలు పెట్టడం, అన్న కాంటీన్, NTR సృజల స్రవంతి ఏర్పాటు చేయకపోవడం మీ చేతగానితనానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోరుకునేది బీజేపీనే తప్ప టీడీపీ కాదు అని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణం కొరకు SPU ఏర్పాటు చేయకపోవడమే కాకుండా తిరిగి బీజేపీని నిందించడం సరికాదు.

ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, నగర ఉపాధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి, శ్రీమతి సుహాసిని ఆనంద్ పాల్గొన్నారు.

శనివారం విశాఖ నగర బీజేపీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర MLC పి వి ఎన్ మాధవ్ ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోశారు. శనివారం నవ నిర్మాణ దీక్ష పేరేదైనా ప్రాంతమేదైనా అదేమాట అదేపాట. ప్రధాని మోడీని విమర్శించడం, బీజేపీని తిట్టడం తప్ప ఇంకేమి లేదు. చంద్రబాబు నిరాశావాద దృక్పథంతో బీజేపీని తిడుతూ ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఆశావాద దృక్పథంతో అభివృద్ధి చెందుతూ ముందుకు పోతోంది. నమ్మక ద్రోహం, కుట్ర రాజకీయాలు, వెన్నుపోటు పాదాలకు నిదర్శనం చంద్రబాబు.










VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి

## విభజన చట్టంలో పొందుపర్చిన 15 అంశాలను అమలు చేయాలి

### రాష్ట్ర గనులు, భూగర్భ శాఖామంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు



విజయనగరం : విభజన చట్టంలోని హామీలను నెరవేర్చనందుకు, ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేసినందున దానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని రాష్ట్ర గనులు, భూగర్భశాఖామంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. శనివారం కోట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నవ నిర్మాణ దీక్ష 2018కు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సహించేది లేదని అందుకు ప్రజలందరూ కలసికట్టుగా పోరాడాలని ఆయన అన్నారు. విభజన చట్టంలో పొందుపర్చిన 15 అంశాలను అమలు చేయాలని ఈటితో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగాఈ ప్రకటించినప్పటికి దానికి నిధులు మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రజాప్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధానితో పాటు అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, విభజన చట్టాల హామీకి రాష్ట్రముఖ్యమంత్రి కేంద్రంతో పోరాడుతూనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధాని నిర్మాణానికి రూ.1500 కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసిందని, వీటికి యుసిలు కూడా సమర్పించడం జరిగిందని, మిగిలిన వాటికి నిధులు మంజూరు చేయడం లేదని ఆయన తెలిపారు. రాజధాని నిర్మాణానికి రూ.22వేల కోట్లతో టెండర్లు పిలవడం జరిగిందని పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. పోలవరం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు రైల్వే జోన్ విశాఖపట్నంలో పెట్టాలని ప్రజలు కోరుతున్నా కేంద్రం మంజూరు చేయడం లేదని ఆయన అన్నారు. రైల్వే జోన్ మంజూరు చేయడం వల్ల ఉత్తరాంధ్రా అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. వెనుకబడిన వివిధ జిల్లాలకు వివిధ జిల్లాలకు రూ.50 కోట్లు చొప్పున ఇస్తామని, రూ.350 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి మరల వెనక్కి తీసుకుందని దీనిని బట్టి కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రంపై ఉన్న వైఖరి అర్థమవుతుందని ఆయన తెలిపారు. విజయనగరం జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయంమంజూరైన దాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించలేదని ఆయన తెలిపారు. రాష్ట్రప్రభుత్వం భూమిని ఇవ్వడంతో పాటు రైతులకునష్టపరిహారం కూడా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. మన జిల్ల వ్యవసాయపరంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాఅని, వ్యవసాయ శాఖ కమిషనర్‌గా పనిచేసిన హరిజవహర్‌లాల్ మన జిల్లాకు కలెక్టర్‌గా రావడం మన అదృష్టమని ఆయన అన్నారు. ఈనెల 2వ తేదీ నుండి ఏడురోజుల పాటు జరిగే నవ నిర్మాణ దీక్ష ప్రజలందరూ పాల్గొనాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ డా.హరిజవహార్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్రప్రజలు నాలుగు సంవత్సరాలు సాధించిన ప్రగతిని సమీక్షించుకుంటున్నామని, నాలుగు సంవత్సరాల్లో అన్ని శాఖల్లో కూడా పురోగతి తీసుకురావడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని ఆయన తెలిపారు. విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసి భవిష్యత్‌లో మంచి ఆదర్శవంతమైన జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. విజయనగరం శాసన సభ్యురాలు మీసాల గీత మాట్లాడుతూ అన్ని వర్గాల వారిఅభివృద్ధికి, న్యాయం చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రిపనిచేస్తున్నారని ఆమె తెలిపారు. 2050 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాల రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. విజయనగరంలో 11,500 నుండి 12000 వరకు గృహ నిర్మాణాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. నిరుపేదలకు 270 చదరపు విస్తీర్ణంలో ఇళ్ల మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ మున్సిపాలిటీని రూ.350 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకుడుగుంతలు నిర్మించి భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం 5 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. విజయనగరం మున్సిపాలిటీలో ఎల్ఇడిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్లు, పార్కులు అభివృద్ధి చేసి స్వచ్ఛభారత్ క్రింద విజయనగరం మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి జి.పాలరాజు, జాయింట్ కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దులనర్సింగరావు, విజయనగరం ఆర్‌డిఓ మురళి, ఎంపిపి చిన్నంనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నవ నిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ కార్యక్రమంలో

# ఎం.పీ., రాష్ట్ర మంత్రులు

పింఛనులు సక్రమంగా వినియోగించుకోండి



శ్రీకాకుళంః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాకరంగా నవ్యాంధ్ర భవిత కోసం చేపట్టిన నవ నిర్మాణ దీక్ష కార్యక్రమం శనివారం శ్రీకాకుళం నగర కార్పొరేషన్‌లో 7 రోడ్ల జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేసి అనంతరం రాష్ట్రభివృద్దికోసం టీడీపీ ప్రభుత్వం (ప్రజల మద్దతుతో , ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సహకారంతో ) పడుతున్న కష్టాన్ని ,చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలును వివరిస్తూ ప్రజాప్రతినిధులు మాట్లాడారు , అనంతరం కొత్తగా మంజూరు అయిన వృద్ధప్య మరియు వితంతు ఫెన్షన్ లబ్దిదారులకు అందచేశారు,ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పితాని సత్యనారాయణ, రాష్ట్ర BC రవాణాశాఖా మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి కిమిడి కళావెంకటరావు, పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్నాయుడు, జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి, స్థానిక శాసనసభ్యులు గుండలక్ష్మీదేవి,స, జెడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి , జాయింట్ కలెక్టర చక్రదరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షడు గౌతు శిరీష, నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ , వివిధ రాష్ట్ర కార్పొరేషన్స్ డైరెక్టర్లు, జిల్లా టీడీపీ నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు , నగర్ర పజానీకం, నగర టీడీపీ క్యాడర్ , జన్మభూమి కమిటీ నాయకులు, డ్వాక్రా మహిళలు మరియు అంగన్వాడీ సిబ్బంది తదితరుల్ పాల్గొన్నారు.

# మోసగాని అరెస్టు: 26 లక్షల సొత్తు స్వాధీనం



కాకినాడ : ఉన్నత చదువులు అభ్యసించిన విద్యావంతుడు వ్యసనాలకు బానిసై అడ్డదారులలో సంపాదించేందుకు పలువురిని మోసంచేసిన యువకుడిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 26లక్షల రూపాయలు విలువగల చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు.శనివారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక జగన్నాధపురం ఏసువారి వీధికి చెందిన సురేష్(28) ఇంజనీరింగ్ విద్యనభ్యసించి జల్సాలు, వ్యసనాలకు బానిసై సంపాదనకై పలువురుని మాయ మాటలతో మోసగిస్తున్నాడని తెలిపారు.


ప్రభుత్వ ఉద్యోగులు తెలుసునని కాకినాడ కార్పొరేషన్‌లో ఉద్యోగాలు వేయిస్తానని తన స్నేహితుడు హేమబాబుకు తెలపగా వీరికి తెలిసున్ననిరుద్యో గ యువత నుండి ఒకొక్కరి వద్ద నుండి 5లక్షల వంతున నలుగురినుండి వసూలు చేసారన్నారు.

ఉద్యోగాల కొరకై ఆనలుగురు నిరుద్యోగులు వత్తిడి చేయగా కొఒస్త్రంత సొమ్ము తిరిగి చెల్లించాడని ఇతనిపై చెక్ బౌన్స్ కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. మాయమాటలతో సురేష్ అప్పులు చేస్తున్నాడన్నారు.గత మార్చినెలలో రాజాజీ వీధిలోని ఐశ్వర్యపెరల్స్ అండ్ జూయలర్స్ యజమాని సుంకర సాయిరాం వద్దకు వెళ్ళి బంగారు బిస్కెట్లు కావాలసి ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేస్తానాని తెలిపి వారి వద్ద నుండి 8వందల గ్రాముల 8 బంగారు బిస్కెట్లు తీసుకున్నాడన్నారు. శరణ్యగులియన్ వారి అకౌంట్ నెంబరు ఇచ్చి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పాడన్నారు. నిందితుడు సురేష్ సెల్ ఫోన్‌లో ముందుగా కూర్చిన మెసేజ్ షాపు యజమాని సాయిరాంకు పంపగా ఆ సమాచారాన్ని సాయిరాం నిర్ధారించుకొనేలోపే బంగారు బిస్కెట్లను తీసుకొని వెళ్ళిపోయాడన్నారు.

విషనిర్ధారణ చేసుకున్న సాయిరాం, నిందితుడు సురేష్ ఆచూకీ కొరకు వెతకినా దొరకనందున స్థానిక మూడవ పట్టణ క్రైం పోలీసులకు పిర్యాదు చేయగా క్రైం ఎస్సై సిచ్. సుధాకర్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుని వద్ద నుండి 26 లక్షల40వేలరూపాయల విలువగల 8బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

ఈకార్యక్రమంలో క్రైం డిఎస్పీ ఎ.పల్లపురాజు,ఎస్సై గోవిందరావు, కానిస్టేబుళ్ళు చిన్న ,శ్రీరాం,అజయ్,వర్మ ,మారుతి పాల్గొనగా వారిని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని అభినందించారు.

# నవ్యాంధ్ర నిర్మాణానికి తికరణ శుద్ధిగా కృషి చేద్దాం





**మొదటిపేజి తరువాయి :**

విద్యార్థుల నుండి భారీ స్పందన లభించింది. శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వాసుపల్లి గణేష్ కుమార్‌లతో కలిసి జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ గవర్నర్ బంగ్లా వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ సిరిపురం మీదుగా వుడా చిల్డ్రన్ ఎరినా ధియేటర్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన నవ నిర్మాణ దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఏపీ ముఖ్యమంత్రి ఎన్,చంద్రబాబు నాయుడు చేసిన దీక్షా ప్రసంగాన్ని ఎల్ఇడి స్క్రీన్ ద్వారా అనుసరిస్తూ నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి త్రికరణ శుద్ధిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రేక్షకులు, శ్రోతలు అంతా సీఎం ప్రసంగానికి ఆనందాన్ని, మద్దతును వ్యక్తం చేశారు.

**నవ నిర్మాణ దీక్షపై ప్రతి ఇంటిలో చర్చ జరగాలి**

ఈ కార్యక్రమ ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర విభజనతో ఉత్పన్నమైన సమస్యలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని ప్రతీ ఒక్కరికీ కలక్టర్ పిలుపునిచ్చారు. దీక్ష జరిగే ఏడు రోజుల్లో రోజుకో అంశం చొప్పున ఏడు రోజులు స్థానిక అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులలో నాయకులు పర్యటించి వాటి అమలుపై ప్రత్యేక సమీక్ష జరిపి సీఎంకు వినిపించాలని కోరారు. సంతృప్తికర స్థాయిలో ఇండ్ల పట్టాలు, ఆర్థిక వినతులు, పింఛన్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎవరైనా అర్హులుంటే వారికి క్లైమ్‌లుస,, కొత్త రేషన్ కార్డులు నివాస స్థలాలు పంపిణీ చేయడం జరుగుతుందని, వాటిలో భాగంగా సాంస్కృతిక కార్యమాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో 10 వేల గృహాలు పూర్తయ్యాయని, ఈ నెల 5వ తేదీన గృహ ప్రవేశ కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలపారు.

**ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి**
**ప్రతీ ఒక్కరూ మద్దతు తెలియజేయాలి**

ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అవిరణ కృషికి ప్రతీ ఒక్కరూ మద్దతు తెలపాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. విభజన సమస్యలను మనసులో పెట్టుకుని కృంగి పోకుండా రాష్ట్రాభివృద్ధికి నడుంకట్టి వెనుకడుగు వేయకుండా ముందుకు వెళ్లడాన్ని అందరూ స్వాగతించాలన్నారు. రాష్ట్రంలో వినూత్న కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వుడా వి.సి బసంత్‌కుమార్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, ఎస్.పి. రాహుల్‌దేవ్ శర్మ, జాయింట్ కలక్టర్ జి. సృజన, రజక ఫెడరేషన్ చైర్మన్ ఆర్. నారాయణ, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ సత్తిబాబు, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ గోవిందరాజులు, తదితరులతో పాటు ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.




వైజాగ్ : శారద AC DTS
వైజాగ్ : వెంకటేశ్వర AC DTS
వైజాగ్ : శ్రీ కన్య AC DTS
మార్నింగ్‌షో & సెకండ్ షో
వైజాగ్ : CMR ఐనాక్స్
(10.10am, 2.15pm, 7.40pm, 10.50pm)
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్
(10.10am, 4.30pm, 7.15pm, 10.00pm)
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్
(10.15am, 1.00pm, 7.25pm, 10.10pm)
వైజాగ్ : ముక్తాస్ ఎ2
(10.15am, 1.15pm, 4.15pm, 10.20pm)
గాజువాక : శ్రీకన్య స్క్రీన్-2 AC DTS
గోపాలపట్నం : సౌజన్య AC DTS
శ్రీహరిపురం : లిఖిత AC DTS
పెద్దగంట్యాడ : అరుణ AC DTS
కూర్మన్నపాలెం : అన్నపూర్ణ AC DTS
రోజూ 2 ఆటలు
షీలానగర్ : STBL స్క్రీన్-2 AC DTS (OUT DOOR)
షీలానగర్ : STBL స్క్రీన్-3 AC DTS (OUT DOOR)
పెందుర్తి : నటరాజ్ స్క్రీన్-1 AC DTS
104 ఏరియా : లక్ష్మీనరసింహ స్క్రీన్-2 AC DTS
మార్నింగ్‌షో & సెకండ్ షో
విజయనగరం : లీలామహల్ AC DTS
విజయనగరం : NCS ఐనాక్స్
(10.00am, 12.35pm, 7.50pm)
శ్రీకాకుళం : కిన్నెర కాంప్లెక్స్ AC DTS
అనకాపల్లి : వెంకటేశ్వర మూవీమార్ట్ AC DTS
నర్సీపట్నం : శ్రీకన్య కాంప్లెక్స్ AC DTS
అచ్యుతాపురం : STBL స్క్రీన్-2 AC DTS
బొబ్బిలి : వెంకట కృష్ణ AC DTS
పలాస : వెంకటేశ్వర AC DTS
రాజాం : అప్సర AC DTS
పార్వతీపురం : సౌందర్య AC DTS
చిట్టివలస : గణేష్ AC DTS
చోడవరం : సాయిలక్ష్మీ AC DTS
పాయకరావుపేట : గౌతమ్ DTS
నరసన్నపేట : లక్ష్మీ AC DTS
కొత్తవలస : రాజా AC DTS
చీపురుపల్లి : విష్ణు AC DTS
యలమంచిలి : తులసి AC DTS
సాలూరు : శ్రీ లక్ష్మీ AC DTS
టెక్కలి : భవాని DTS
గజపతినగరం : వెంకటేశ్వర AC DTS
ఇచ్చాపురం : పూర్ణ AC DTS
నెల్లిమర్ల : సాయి సుభద్ర DTS
కొత్తూరు : ఉమాశంకర DTS
పొందూరు : ఎం.పి.బాలాజి AC DTS
వేములపూడి : వెంకటేశ్వర AC DTS
అడ్డురోడ్డు : లక్ష్మీనరసింహ AC DTS
కె.డి.పేట : స్వామి సత్యనారాయణ DTS
కొత్తకోట : రవిటాకీస్ DTS
సోంపేట : తిరుమల DTS
పైడిభీమవరం : వెంకటరమణ AC DTS
భోగాపురం : గోపాలకృష్ణ AC DTS
పూసపాటిరేగ : సాయికృష్ణ AC DTS



సూపర్ హిట్
కేవలం మిమ్మల్ని నవ్వించడానికి రాజుగాడు మీ ఊరు వచ్చాడు !
తప్పక చూడండి
మీరు నవ్వడం ఖాయం !
రాజుగాడు
RAMABRAHMAM SUNKARA SANJANA REDDY
KISHORE GARIKIPATI AJAY SUNKARA LAKSHMAN REDDY
GOPI SUNDAR B.RAJAASEKAR M.R.VARMA KRISHNA MAYA SAI DASAM
రిలీజ్ : శ్రీ శ్రీసాయిలక్ష్మీఫిలిమ్స్, వైజాగ్.